Crime News ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం, మే 07, 2026 | సంపుటి - 20 | సంచిక 231 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# నామినేటెడ్ పోస్టులు భర్తీ

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేశ్ నియమితులయ్యారు.

తరువాయి 2లో

# ధాన్యం కొనుగోళ్లపై
# బీఆర్ఎస్ విష ప్రచారం

## 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
## 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం



- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

హైదరాబాద్ : ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

తరువాయి 2లో



# రైతు డిక్లరేషన్..
# ఓ బోగస్ పత్రం

## రైతులను వంచించిన రేవంత్, రాహుల్
## రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
## రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది
## కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ
## కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
## బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
## రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు

వరంగల్ : రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు.

2లో



# కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు
## మంత్రి సీతక్క డిమాండ్

హైదరాబాద్ : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.

2లో

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

## సిఎం అభ్యర్థిపై బిజెపిలో సమాలోచనలు
## ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు

2లో

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

## 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
## మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన
## పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
## గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
## నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత



చెన్నై : టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేక పోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు

2లో



# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

## కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్
## ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
## కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్ పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు.

తరువాయి 2లో

# రూ.2 లక్షల కోట్ల
# పెట్టుబడులకు ఆమోదం

## 17వ ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు

అమరావతి : రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది.

తరువాయి 2లో



# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

## శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

తిరుపతి : శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమకు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యారియర్ ఏసీ తయారీ కేంద్రం భారతదేశంలోని తమ ఉత్పత్తుల్లో 80 శాతం శ్రీసిటీలో నుంచి సరఫరా చేయబోతోందని తెలిపారు. కుటుంబంలో తల్లి ప్రేమ ముందు.. ఓ తండ్రి చేసే త్యాగాలు పిల్లల కంటికి తెలియదన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి చేసిన కృషిని కొందరు సరిగ్గా అర్థం చేసుకోరని.. అయినా కూడా ఆయన అనుకున్నది సాధిస్తారని చెప్పుకొచ్చారు. పారిశ్రామికవేత్తలకు ఏ రకమైన సేవలైనా ఒక్క వాట్సాప్ మేసేజ్‌తో చేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. శ్రీసిటీలో 70 వేల మంది ఉద్యోగుల్లో 35 వేల మంది మహిళలు ఉన్నారని.. శ్రీశక్తికి ఇది నిదర్శనమన్నారు. శ్రీసిటీలోని పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఈ నెలాఖరులోపు ఏఐ ద్వారా నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టబోతున్నామని లోకేశ్ వెల్లడించారు. శ్రీసిటీలో క్యారియర్ గ్లోబల్ సంస్థ వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి

2లో

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

## విధులకు ఏళ్లుగా గౌర్హాజరు
## 51 మందిపై వేటు వేసిన ప్రభుత్వం
## క్రమశిక్షణా రాహిత్యాన్ని ఉపేక్షించేది లేదన్న మంత్రి సత్యకుమార్



అమరావతి : ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్రమశిక్షణ, రోగులకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న వైద్యుల పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతారాహిత్యాన్ని ఎంతమాత్రం సహించబోమని స్పష్టం చేస్తూ.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని 51 మంది

2లో

# నామినేటెడ్ పోస్టులు భర్తీ

వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్: గట్టు తిమ్మప్ప, యాదవ కార్పొరేషన్ చైర్మన్: రఘునాథ్ యాదవ్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్: గుంజా రేణుక హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్: దూడెం వెంకట రమణ, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్: చరణ్ కౌశిక్,తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకట రమణ, వాషర్ మెన్ – డాక్టర్ అజయ్ కుమార్ గీత కార్మిక – చంద్ర శేఖర్ గౌడ్,పెరిక – గొంగరి వెంకటేశర్లు,మేర – సంగ వెంకట్ రాజం,మున్నూరు కాపు – బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,పద్మశాలి – గూడూరి శ్రీనివాస్,వెలమ – జువ్వాడి నర్సింగ్ రావు ఉన్నారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే–4, ఐయూఎంఎల్–2, సీపీఐ–2, సీపీఎం–2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవీకే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించారు. శాశ్వత ఉద్వాసనకు గురైన 51 మందిలో బోధనాసుపత్రులకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్లు 8 మంది, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 41 మంది, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారు. వీరితో పాటు మరో ముగ్గురు ప్రొఫెసర్లపై త్వరలోనే కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలగించిన వారిలో కొందరు ఏడేళ్ల నుంచి, మరికొందరు ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉంటూ సొంత వ్యాపకాలు సాగిస్తున్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండక్ట్) రూల్స్–1964 ప్రకారం ఏడాదికి మించి విధులకు గైర్హాజరైతే రాజీనామా చేసినట్లుగానే పరిగణించే అధికారం ప్రభుత్వానికి ఉంది. నిబంధనల మేరకు వీరికి ముందస్తుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణ ఇవ్వడానికి తగిన సమయం ఇచ్చినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఏడాదిలోపు గైర్హాజరీలో ఉన్న మరో 33 మంది వైద్యులు ఇందులో ఇద్దరు అసోసియేట్ ప్రొఫెసర్లు, 31 అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా విధుల్లో చేరని పక్షంలో వీరిని కూడా విధుల నుంచి తొలగించనున్నట్లు హెచ్చరించారు. ప్రభుత్వ హెచ్చరికలతో ఇప్పటికే 11 మంది వైద్యులు తిరిగి విధుల్లో చేరారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని ఏమాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. . త్వరలోనే మరో ముగ్గురు ప్రొఫెసర్లపై కూడా ఇటువంటి చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. విధులకు గైర్హాజరైన వారిలో కాకుండా, మరో 33 మంది వైద్యులకు ప్రభుత్వం ఛార్జిమెమోలు జారీ చేసింది. వైద్య సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతోనే ఈ కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

### బత్తిన కుటుంబ సభ్యుల ప్రకటన

హైదరాబాద్,మే6 : ఆస్తమా వ్యాధిగ్రస్తులకు అందించే చేప ప్రసాదం పంపిణీ జూన్ 8న ప్రారంభించనున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఉబ్బసం, శ్వాస కోస వ్యాధులను నివారించేందుకు ఉచితంగా అందించే చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేప ప్రసాదం పంపిణీ ఉంటుందని బత్తిని మృగశిర ట్రస్టు నిర్వాహకులు, దివంగత బత్తిని హరినాథ్ కొడుకు అమర్నాథ్ గౌడ్ తెలిపారు. జూన్ 8వ తేదీన తమ కుటుంబ సభ్యులు చేప ప్రసాదం సేవించిన తర్వాత సాయంత్రం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానానికి తరలించనున్నట్లు తెలిపారు. ముహూర్తం ప్రకారం అదేరోజు రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. చేప ప్రసాదం పంపిణీకి ఇప్పటికే ఫిషరీ డిపా÷–టం÷–మెంట్, ఎగ్జిబిషన్ గ్రౌండ్, పోలీస్ డిపా÷–టం÷–మెంట్, జీహెఎంసీ, ప్రభుత్వం పర్మిషన్ తీసుకున్నామని బత్తిని కుటుంబ సభ్యులు అమర్‌నాథ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, అనిరుధ్ గౌడ్, దుర్గా గౌడ్ మంగళవారం తెలిపారు. సుమారు 180 ఏండ్లకు పైగా చేప ప్రసాదం పంపిణీ జరుగుతోందని, ఎక్కడా ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్‌ఛైర్‌తో పాటు అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు శతాబ్దాలుగా బత్తిని కుటుంబం చేపప్రసాదం పంపిణీ చేస్తోందని తెలిపారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాశ సంబంధ వ్యాధుల నివారణకు మృగశిర కార్తె ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా నోటిలో వేస్తామని ఆయన పేర్కొన్నారు.

# పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం

## విద్యుత్ పునరుద్ధరణకు గ్రామస్థుల డిమాండ్

సిద్దిపేట,మే6 : గాలి వాన బీభత్సం సృష్టించడంతో జన జనజీవనం అతల కుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. విద్యుత్ స్తంభాలు గాలివానకు కుప్పకూలాయి. రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. భారీ గాలివాన రావడంతో కొత్తపల్లి,టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 11కేవి విద్యుత్తు స్తంభాలు గాలివానకు కిందపడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో గాలివానకు రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడ్డాయి. వందల ఎకరాల్లో వరి పంట చేతికి వచ్చిన సమయంలో నేలరాడంతో రైతులకు నష్టం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నారు. కొత్తపల్లి సర్పంచ్ శ్యామల ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రోడ్డుపై ఉన్న భారీ వృక్షాలను తొలగించి రాకపోకలను సరి చేశారు. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించడంతో మండల వ్యాప్తంగా పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# రైతు డిక్లరేషన్.. ఓ బోగస్‌పత్రం

రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క – సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్–2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్–2, మెట్రో ఫేజ్–3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్–1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్–2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్–2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్–3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్–ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# టివికెకు తమిళ కాంగ్రెస్ మద్దతు

### ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన

### తిరుచ్చిఒ సీటును వదులుకోబోతున్న విజయ్

### ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా కూత

చెన్నై : తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషరతుగానే ఈ మద్దుతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకుంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది. అందుకే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యం తోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్– టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది. తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది' అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది. ఇకపోతే టివికె గురువారం ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుంది. ఈ క్రమంలో టాలీవుడ్, కోలీవుడ్‌లో గ్లామర్‌కు ప్రతీకగా నిలిచిన త్రిషా కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేయబోతుందా? ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీవీకే అధినేత విజయ్ తీసుకోబోతున్న నిర్ణయాలు, జరుగుతున్న అంతర్గత చర్చలు ఈ ఊహాగానాలకు మరింత ఊపునిస్తున్నాయి. అద్భుతమైన రాజకీయ అరంగేట్రంతో తిరుచిరాపల్లి(తిరుచ్చి) ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించిన విజయ్.. ఇప్పుడు ఒకచోట రాజీనామా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసి, పెరంబూర్ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోనున్నట్టు తెలుస్తోంది. ఖాళీఅయ్యే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్న దానిపై టీవీకేలో చర్చలు జోరందుకున్నాయి. అంతకంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద డిబేట్స్ నడుస్తున్నాయి. టీవీకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు గానీ.. సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం బైపోల్ టికెట్ త్రిషకే అని కమిట్ అయిపోతున్నారు. సీఎం అవుతానంటూ గతంలో త్రిష కామెంట్స్ చేయడం.. ఇప్పుడు త్రిష రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లుగా చెబుతున్న విజయ్ పార్టీ టీవీకే గెలుపొందడం.. విజయ్ పోటీ చేసిన రెండింటిలో ఒక చోట బైపోల్ వచ్చే అవకాశం ఉండటం.. వెరసి పరిస్థితులన్నీ త్రిష తన కలను నెరవేర్చుకునేందుకు సహకరిస్తున్నాయా? అని నెట్టింట పెద్ద చర్చే నడుస్తోంది. ప్రస్తుతానికి త్రిష తాను కలగన్నట్లుగా సీఎం అయ్యే అవకాశం లేదుగానీ.. విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామా చేస్తే మాత్రం.. ఆ స్థానాన్ని త్రిషకు ఇస్తారని.. ఆమెను గెలిపించుకుని ప్రభుత్వంలో కీలక పోస్ట్ ఇస్తారనే ప్రచారమైతే జోరుగా సాగుతోంది. మొత్తంగా.. త్రిష నిజంగానే ఎన్నికల బరిలోకి దిగుతుందా? టీవీకే ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందా? లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.

# రైతుల కన్నీళ్లలో రేవంత్ కొట్టుకు పోవడం ఖాయం

### వరంగల్ రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్

వరంగల్ : కేసీఆర్ పాలన రైతాంగానికి స్వర్ణయుగమని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. రైతుబిడ్డగా వ్యవసాయాన్ని పండుగ చేసే విధంగా కేసీఆర్ పాలన కొనసాగిందని అన్నారు. రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు రాబందు పాలన అని విమర్శించారు. రైతు కన్నీళ్లలో రేవంత్ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని స్పష్టం చేశారు. హనుమకొండలో బీఆర్ఎస్ చేపట్టిన రైతు సంగ్రామ సభలో సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతు బాగుండాలంటే మళ్లీ కేసీఆర్ పాలన రావాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వ్యవసాయం ఆగమైందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రెండున్నరేళ్లలో వెయ్యి మంది రైతులు చనిపోయారని తెలిపారు. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదిన గడ్డ వరంగల్ అని తెలిపారు. బీఆర్ఎస్ సభ పెడతామంటే కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతుందని అన్నారు. కేసీఆర్ జగిత్యాలలో మీటింగ్ పెడితే అదే సమయానికి రేవంత్ రెడ్డి మీటింగ్ పెట్టారని తెలిపారు. కానీ రేవంత్ సభ అట్టర్ ఎ–లాప్ అయ్యిందని విమర్శించారు.

# కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క–సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

# శ్రీసిటీలో క్యారియర్ ఏసీ పరిశ్రమ

ఉపాధి లభించనుంది. శ్రీసిటీ పరిధిలోని ఆరూరు వద్ద ఈ పరిశ్రమకు 40 ఎకరాల స్థలం కేటాయించారు.ఒకటి, రెండు టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీలే కాకుండా భారీ పారిశ్రామిక సముదాయాలకు వినియోగించే 1000 టన్నుల నుంచి 5000 టన్నుల సామర్థ్యం కలిగిన కూలింగ్ సిస్టమ్స్‌ను క్యారియర్ సంస్థ తయారు చేయనుంది. ఉదయం సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామికవాడకు చేరుకున్న మంత్రి లోకేశ్‌కు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతిఒక్కరినీ మంత్రి ఆత్మీయంగా పలకరించి ఫొటోలు దిగారు. శ్రీసిటీలో శంకుస్థాపన అనంతరం మంత్రి లోకేశ్ తిరిగి ఉండవల్లికి వెళ్లనున్నారు.

# రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ప్రభుత్వ సలహా దారుగా మాజీ డిజిపి నియామకం

### స్టే విధించాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు

హైదరాబాద్,మే6 : తెలంగాణ రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ బి. శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని పిటిషన్‌లో ఆయన ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

## భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

### గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

హైదరాబాద్,మే6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

### బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి

### మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ

హైదరాబాద్,మే6 : రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మక్క కొనుగోళ్లు చేపట్టండి

### నిర్మల్ జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

నిర్మల్,మే6 : మొక్కజొన్న, జొన్నల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల ఆందోళన చేపట్టారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలం గుండంపెల్లి గ్రామ రైతులు నిర్మల్- బైంసా జాతీయ రహదారిపై బైఠాయించారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే కొనుగోలు కేంద్రాలు లేక పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేక, అప్పులు చేసి పండిస్తే తీరా దాళారులకు అమ్మాల్సిన దుస్థితి నెలకొందన్నారు. జిల్లా కలెక్టర్ వచ్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే వరకు ఆందోళన విరమించబోమని స్పష్టం చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## పోలీస్ అధికారినే ఆటపట్టించిన పోకిరీలు

హైదరాబాద్,మే6 : ఆమె ఓ పోలీస్ ఉన్నతాధికారి. ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్వయంగా తానే రంగంలోకి దిగింది. ఆవిడే మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి. ఇటీవలే మల్కాజిగిరి సీపీగాఅఖ ఞాబీపజీబిరతి బాధ్యతలు చేపట్టిన ఆమె బుధవారం అర్ధరాత్రి కీలక ఆపరేషన్ చేపట్టి సీపీగా కాకుండా సగటు మహిళగా బస్టాండ్‌లో ఒంటిరిగా నిలబడింది.దీంతో అక్కడ ఉన్నది సీపీ సుమతి అని తెలియక సుమారు 40 మంది పోకిరీలు ఆమె చుట్టూ చేరి రకరకాల ప్రశ్నలతో వేధించారు. ఇందులో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం గమనార్హం. ఈ క్రమంలో సీపీ సాధారణ మహిళలు పడే ఇబ్బందులను తాను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

### ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు

### రౌండ్ టేబులు సమావేశంలో కవిత



హైదరాబాద్,మే6 : ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

## సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

### జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం

### డిజిపి సివి ఆనంద్‌కు ఆదేశాలు జారీ

హైదరాబాద్,మే6 : తన కాన్వాయ్ కారణంగా సామాన్యులకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

## రైతులను ముంచి..ఇప్పుడు మొసలి కన్నీరు

### కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం

### కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ,మే6 : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహూల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదారులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా

### పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు,ఎంపి వంశీకృష్ణ

సెద్దపల్లి,మే6 : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఎంపీ వంశీకృష్ణ. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిందని... నిరుద్యోగులకు ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కష్టపడితే ఫలితం ఉంటుందని.. ప్రతి ఒక్కరు కష్టపడి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులు స్కిల్స్ నేర్చుకుని ఉపాధి అవకాశాలు పొందొచ్చని అన్నారు. రాష్ట్రంలో మరో 120 కొత్త స్కిల్ సెంటర్లు రాబోతున్నాయని... 15 వేల నుంచి 20 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాలానికి అనుగుణంగా స్కిల్స్ అవసరమని.. అలాంటి స్కిల్స్ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. ప్రభుత్వం తరఫున మంచిర్యాల జిల్లాలో కూడా ఒక జాబ్ మేళా నిర్వహించాలని కోరుతున్నానని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..యువత ను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పరిశ్రమల్లో జాబ్స్ కావాలంటే నైపుణ్యం ఉండాలని.. లేకపోతే పెంచుకోవాలి..అందుకే ముందుగా స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు. టాస్క్ ద్వారా 4 వేల ఉద్యోగ అవకాశాలు ఇవ్వాళ కల్పించామని... షార్ట్ లిస్ట్ లో 1500 మంది ప్రస్తుతం ఉద్యోగాలు పొందారని అన్నారు. మంచిర్యాలలో కూడా జాబ్ మేళా నిర్వహిస్తామని...యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు.

## మక్కులు కొని రైతులను ఆదుకోండి: ఎమ్మెల్యే

జగిత్యాల,మే6 : మీకు పాదాభివందనం చేస్తాం. దయచేసి మక్కలు కొనండి అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అధికారులను వేడుకున్నారు. కొన్ని రోజులుగా కల్లాల్లోనే మక్కలు పేరుకుపోవడం, వర్షాలకు తడిసి ముద్దవుతుండంతో ఆయన మక్కజొన్న కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ డీఎంకు ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సంజయ్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న కొనుగోలు విషయంలో గత నాలుగు వారాలుగా జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. లారీలు పంపించండి.. నేను మోస్తా, లేదంటే మా కార్యకర్తలను మోస్తారని అధికారులకు సూచించారు. మీరు అ÷-జగ్గ÷ంటుగా లారీలు పంపించండని ఎమ్మెల్యే కోరారు. ఈ క్రమలో మహిళా రైతులు ఎమ్మెల్యే కాళ్ల మీద పడి తమ గోడును వెల్లబోసుకున్నారు.

## వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

### నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి,మే6 : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టివికెకు మద్దతు ఇవ్వడం కాంగ్రెస్ ఇష్టం

### అందుకు తప్పు పట్టాల్సిన అవసరం లేదు

### డిఎంకె ఎంపి కనిమొళి వెల్లడి

చెన్నై,మే6 : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల అనంతరం కొత్త పొత్తులు చోటుచేసు కుంటున్నాయి. రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ సారథ్యంలో టీవీకే తాజాగా ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతుండటంతో ఆ పార్టీకి కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. దీంతో టీవీకేతో కాంగ్రెస్ పొత్తు ఖరారైంది. ఎన్నికలకు ముందు డీఎంకేతో పొత్తుతో కాంగ్రెస్ పోటీ చేసి 5 స్థానాల్లో గెలిచింది. అయితే ఎన్నికల అనంతరం టీవీంకేతో జత కట్టింది. తాజా పరిణామాలపై డీఎంకే ఎంపీ కనిమొళి (ఐజీనితిపనీళితతి) స్పందించారు. తమ భాగస్వామ్య పార్టీలకు ఎవరితో కలిసి వెళ్లాలో నిర్ణయించుకునే హక్కు ఉందని అన్నారు. 'మేము (కాంగ్రెస్-డీఎంకే) చాలా ఎన్నికలు కలిసి పనిచేశాం. ఇవాళ కూ డా ఎన్నికల్లో కలిసి పోటీచేసి ఓటమి చవిచూశాం. ప్రతి పార్టీ తమకు ఏదైతే సరైనదని అనిపిస్తుందో అది చేసే హక్కు ఉంటుంది. ఇతరుల గురించి నేను చెప్పేమీ లేదు. మేము మాత్రం మా పోరాటం కొనసాగిస్తాం' అని మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కనిమొళి తెలిపారు. ఞాగస్వామ్యులు ఎప్పుడూ కలిసి ఉండేందుకు డీఎంకే స్టాలిన్ ప్రాధాన్యం ఇస్తుంటారని కనిమొళి చెప్పారు. తమది సైద్ధాంతిక కూటమి అని చెప్పారు. టీవీకే సెక్యులర్ పార్టీగా చెప్పుకోవడంపై అడిగినప్పుడు తమిళనాడులో రాజకీయాల్లో మరో సెక్యులర్ పార్టీ వస్తే తమకు ఎలాంటి భయం లేదన్నారు. డీఎంకే ఓటమిపై మాట్లాడుతూ, ఫలితాలపై తప్పనిసరిగా డీఎంకే విశ్లేషించుకుంటుందని అన్నారు. ఓటమికి కారణాలు ఇప్పుడే చెప్పలేమని, అయితే వీటిపై విశ్లేషణ చేసుకోవడం చాలా కీలకమని అన్నారు. తమిళనాడు ప్రజలు మార్పును కోరుకున్నారని, విజయ్‌కు తమ అభినందనలని చెప్పారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారో అలాంటి ప్రభుత్వాన్ని టీవీకే అందిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. డీఎంకే చాలా ఎన్నికలు చూసిందని, ఎన్నో విజయాలు, మరెన్నో పరాజయాలు చూసిందని, ముందుకు ఎలా వెళ్లాలనేది పార్టీకి బాగా తెలుసునని చెప్పారు. ఈ ఎన్నికల్లో డీఎంకే 234 స్థానాల్లో పోటీచేసి కేవలం 59 సీట్లు గెలుచుకుంది. డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ సైతం కొలత్తూరు కంచుకోటలో ఓటమి చవిచూశారు.

## నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

### మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్

పాట్నా,మే6 : బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం.

# సంపాదకీయం

## మమతా బెనర్జీ అహంకారం!

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యుడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్‌ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరిగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత్త ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెంగాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

# సంక్షోభంలో ఎపి వ్యవసాయరంగం



### సమగ్రమైన ప్రనాళిక లేని పార్టీలు

### పోలవరంపై దోబూచులాటలు

### నిర్వాసితులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయరంగం, రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో వున్నది. నీటిపారుదల రంగాన్ని తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ నిర్లక్ష్యం చేశాయి. కౌలు రైతాంగం అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. రైతాంగ సమస్యలు పరిష్కరించాలంటే స్వామినాథన్, జయతీ ఘోష్, రాధాకష్ణన్ కమిటీల సిఫార్సులు అమలు జరపాలి. రైతులందరికీ రుణాలు, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. కౌలు రైతుల కోసం 2011లో చేసిన చట్టం గానీ, 2019లో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన చట్టం గానీ ఉపయోగపడలేదు. కౌలురైతులకు భూయజమాని సంతకం వుండాలనే నిబంధన వలన రుణాలు అందటంలేదు. కౌలు రైతులందరికీ భూయజమాని తీసుకున్న రుణంతో సంబంధం లేకుండా బ్యాంకుల రుణాలు కల్పించాలి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధార, వెలిగొండ, హంద్రి-నీవా, గాలేరు-నగరి మొదలైన ప్రాజెక్టులతో పాటు మధ్య-చిన్న తరహా నీటి ప్రాజెక్టులను కూడా తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. ఉదాహరణకు ఇరిగేషన్‌కు బ్జడెట్‌లో గత నాలుగేళ్లలో రూ.61,573 కోట్లు కేటాయించి, రూ.32,059 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం దారుణమైన విషయం. ప్రాజెక్టుల ద్వారా జలాలను వినియోగించకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అసాధ్యం. విభజన చట్టంలో సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పర్యావరణ, అటవీ, పునరావాస, పునర్నిర్మాణ అనుమతులకు కేంద్రానిదే బాధ్యత అని పేర్కొన్నారు. 2017-18 సవరించిన అంచనాల ప్రకారం మొత్తం వ్యయం రూ.55,606 కోట్లుగా అంచనా వేశారు. దీనిలో భూసేకరణకు, పునరావాసానికి రూ.33 వేల కోట్లు ప్రతిపాదించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించటం అతి పెద్ద అంశం. 373 గ్రామాలలో 1,05,000 కుటుంబాలు నిర్వాసితులుగా మారతాయి. ఇప్పటికి కేవలం 8,000 కుటుంబాలకు మాత్రమే పునరావాసం జరిగి 9 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పునరావాసం జరగకుండా పోలవరం ప్రాజెక్టు పూర్తికాదు. పునరావాసానికి కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలని విభజన చట్టం తెలుపగా, నిధులతో మాకు సంబంధంలేదని కేంద్రప్రభుత్వం వివరిస్తున్నది. ఈ వారంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్వాసితుల పునరావాసం కోసం రాష్ట్ర ప్రజలపై 'సెస్సు' విధిస్తామని ప్రతిపాదించడం దారుణమైన విషయం. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి న్యాయంగా రావలసిన హక్కులను సాధించుకోకుండా, ఈ రకమైన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రజల హక్కులను దెబ్బతీస్తాయి. విశాఖపట్నం ఉక్కు కర్మగారాన్ని 'విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు' నినాదంతో అనేక త్యాగాల ద్వారా సాధించుకున్నాము. ఆనాటి ఉద్యమంలో 32 మంది మరణించి ప్రాణత్యాగం చేశారు. 64 గ్రామాలకు చెందిన రైతులు ఉక్కు కర్మాగారం కోసం 26 వేల ఎకరాలు ఇచ్చి త్యాగం చేసి, నిర్వాసితులుగా మారారు. ఇప్పుడు ఉక్కు కర్మాగారం ఆస్తుల విలువ రెండు లక్షల కోట్లకు పైగా ఉంటుంది. ఉక్కు కర్మాగారం వలన విశాఖ నగరం, గాజువాక వంటి ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయి. ఉక్కు కర్మాగారానికి స్వంత గనులు ఇవ్వకుండా, వివక్షత చూపటంతో ఉక్కు కర్మాగారం కొంత మేరకు నష్టాలు ఎదుర్కొన్నది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటీకరిస్తామని, జిందాల్-అదానీ వంటి క్రోనీ పెట్టుబడిదారులకు అమ్మేస్తామని ప్రకటించడం దారుణమైన విషయం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత వెయ్యి రోజులకు పైగా పెద్ద ఉద్యమం జరుగుతున్నది. వామపక్షాలు ప్రధాన పాత్ర వహించాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పట్ల, అభివృద్ధి పట్ల మూడు ప్రాంతీయ పార్టీలు స్పష్టంగా లేవు. 'సంక్షేమమే' మొత్తం అభివృద్ధి అన్న విధంగా వ్యవహరిస్తున్నాయి. వ్యక్తిగత దూషణలు, నిందలతో ఎన్నికల ప్రచారం చేస్తున్నాయి. కులతత్వాన్ని రెచ్చగొడుతున్నాయి. అదే సమయంలో 'ఇండియా' వేదికలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే 'ఆంధప్రదేశ్‌కు ప్రత్యేక హోదా' కల్పించే ఫైల్‌పై సంతకం చేస్తామని ప్రకటించింది. విభజన హామీలు అమలు చేస్తామని ప్రకటించలేకపోతున్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు, వామపక్ష సంఘాలు, దళిత-బహుజన సంఘాలు, అభ్యుదయ వాదులు, మేధావులు అందరూ కలసి ఆంధప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం జరిగే కృషిలో భాగస్వాములై, రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవాలి. అప్పుడే సమస్యలు పరిష్కారం కాగలవు.

# యూపిలో దారుణ ఘటన

### బాలికపై అత్యాచారం హత్య

### దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

లక్నో,మే6(ఆర్ఎన్ఎ): ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలికపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలిక మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.

# సీఎం పదవికి హిమంతబిశ్వ శర్మ రాజీనామా

### గవర్నర్‌ను కలిసి రాజీనామా సమర్పణ

గౌహతి,మే6 : అస్సాం ముఖ్యమంత్రి పదవికి హిమంత బిశ్వ శర్మ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు అందజేశారు. బుధవారం లోక్ భవన్‌కు వెళ్లిన హిమంత బిశ్వశర్మ.. తన కేబినెట్ సహచరులతో కలిసి రాజీనామా చేశారు. దీంతో బీజేపీ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఇదే విషయాన్ని తెలియజేస్తూ సీఎం కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. రాజీనామాను ఆమోదించి, కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే వరకూ శర్మను తాత్కాలిక ముఖ్యమంత్రిగా కొనసాగాలని గవర్నర్ కోరినట్లు వెల్లడించింది. రాజీనామా అనంతరం లోక్ భవన్ వెలుపల మీడియాతో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. మే 11 తర్వాత ముఖ్యమంత్రి, కేబినెట్ మంత్రుల ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇది చరిత్రాత్మక విజయం కావడంతో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. కేంద్ర పరిశీలకుల సమక్షంలో జరిగే బీజేపీ శాసనసభ పక్ష సమావేశంలో కొత్త సీఎంని ఎంపిక చేస్తారని శర్మ తెలిపారు. కాగా, 126 మంది సభ్యులున్న అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరగగా.. మే 4న ఫలితాలు విడుదల అయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి 102 స్థానాలను కైవసం చేసుకుంది.

# సినిమా పేరుతో 25 లక్షల మోసం

### సంగీత దర్శకుడు పలాశ్ మచ్చల్‌పై కేసు

ముంబయి,మే6 : ప్రేమపేరుతో టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన ను మోసం చేసిన ప్రముఖ సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ పై మహారాష్ట్రలోని సాంగ్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. స్మృతి మంధాన స్నేహితుడు విజ్ఞాన్ ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ పరిణామం చోటుచేసుకుంది. విజ్ఞాన్ ప్రకాశ్ తన ఫిర్యాదులో పలాశ్ ముచ్చల్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక సినిమా ప్రాజెక్టు కోసం పలాశ్ తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని, అయితే ఆ తర్వాత తనను మోసం చేశారని విజ్ఞాన్ పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 22న ఈ విషయంలో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని, ఆ సమయంలో పలాశ్ తన కులాన్ని ఉద్దేశించి అసభ్య పదజాలంతో దూషించారని ఫిర్యాదులో వివరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సాంగ్లీ పోలీసులు పలాశ్ ముచ్చల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం పోలీసులు ఈ కేసును విచారిస్తున్నారు. దీనిపై పలాశ్ ముచ్చల్ ఇంకా అధికారికంగా స్పందించాల్సి ఉంది. పలాశ్ ముచ్చల్ వ్యక్తిగత జీవితం కూడా గత కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన, క్రికెటర్ స్మృతి మంధాన మధ్య నిశ్చితార్థం జరిగి, పెళ్లి కూడా ఎ÷-లాన్ అయినప్పటికీ అనూహ్యంగా అది రద్దయినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై అప్పట్లో సోషల్ మీడియాలో అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. వాటిపై స్పందించిన పలాశ్, ఆధారాలు లేని వార్తలను నమ్మవద్దని, తన వ్యక్తిగత జీవితంపై అనవసర వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొన్నారు. అయితే తాజాగా నమోదైన అట్రాసిటీ కేసుతో పలాశ్ ముచ్చల్ చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# జీవితం అంటేనే గెలుపోటములు !

తిరుమల : మనం చిన్నప్పుడు ఎన్నో ఆటలు ఆడి ఉంటాం. ప్రతి ఆటకూ ఒక పందెం ఉంటుంది. ప్రత్యర్థులుంటారు. గమ్యం ఉంటుంది. గెలుపూ ఉంటుంది. లోకంలో ఒక విచిత్రమైన, అద్భుతమైన క్రీడ ఉంది. అదే జీవితం. అందులో మనం ఆట నడిపేందుకు ఎన్నుకున్న విధానం ఉంటుంది. కోరుకున్న 'ప్రాధాన్యం' ఉంటుంది. అప్పుడదే, ఆ విధానమే జీవితం అవుతుంది. అదే... మముక్షత్వం. అదే జీవితం. మరొకటి లేని నిశ్చిత విధానం అదే... మన క్రీడ. మనం ముచ్చటగా ఆడుకునే, ఆడుకోవలసిన ఆట. దానిలో ప్రత్యర్థులం మనమే. మనమీద మనమే గెలవాలి. ఎవరితోనూ పోటీ ఉండదు. ఎవరి ప్రోద్బలమూ ఎవరో దిగలాగడమూ ఉండవు. మన ఆట మనదే. మన నియమ నిబంధనలు మనవే. మనం విధించుకున్న, మనం నియంత్రించుకున్న జీవన సరళి, శైలి మనదే. ఎంత విచిత్రం! ఇంత వింతైన అపురూపమైన ఆట మరొకటేదీ ఉండదు. ఈ జీవితకాల క్రీడను మనం జీవిస్తూనే ఆడుకోవచ్చు. ఆటనే జీవించవచ్చు. దాని కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆటలోనే జీవితం. జీవితమే ఆట. ఎవరి అనుమతీ తీసుకోవలసిన పని లేదు. ఏ క్రీడా సామగ్రినీ సమకూర్చుకోవలసిన శ్రమ లేదు. ప్రథమంలో గురువు, ఆసనం, శాస్త్ర పరిజ్ఞానం... ఆ తరవాత, ఆ తరవాత్తరవాత వివేకం, వైరాగ్యం, కౌపీనం, మౌనం, ఆంతర్య జీవనం, అనంతాన్వేషణ... క్రమేణా అద్భుతమైన సాధనైశ్వర్యం!!



ఆధ్యాత్మికం

# కేంద్ర ప్రభుత్వ తీరుతో ధాన్యం కొనుగోలు ఆలస్యం

• నిబంధనలు సడలించి కొనుగోలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం • తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను పరిశీలించిన మంత్రి అడ్లూరి





**ధర్మపురి, మే 6, (ది క్రైమ్ న్యూస్):** ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త నిబంధనలు కొనుగోలులో ఆలస్యం జరిగిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జగిత్యాల జిల్లాలో కురిసిన ఆకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ బుధవారం ఉదయం పరిశీలించారు. ధర్మపురి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం, మక్కజొన్నలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకువచ్చిందని అన్ లైన్ లో ట్రక్ షీట్ తో పాటు ధాన్యం తరలిస్తున్న వాహనాలకు జిపిఆర్ఎస్ వంటి సాంకేతిక సమస్యలతో కొనుగోలు 15 రోజులు ఆలస్యంగా ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. కేంద్రం తీసుకొచ్చిన నిబంధనలతో రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నిబంధనలను సడలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత పద్ధతిలో ధాన్యం కొనుగోలుకు ఆదేశాలు జారీ చేయడంతో కొనుగోలు ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు. వారం పది రోజుల్లో మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యంతో పాటు మక్కజొన్న ను కొనుగోలు చేస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన పడవద్దు ధర్నాలు రాస్తారోకోలకు దిగవద్దని రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు ప్రభుత్వం మే కొనుగోలు చేసే విధంగా బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అడ్లూరి తెలిపారు. అధికారులు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మంత్రి సందర్భంగా సూచించారు. రైతులకు కొనుగోలు విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని మంత్రి సూచించారు. రైతులకు ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజు, సౌళ్ల నరేష్, చీపురుశెట్టి రాజేష్ తదితరులు ఉన్నారు.

# జేఈఈ మెయిన్ ఫలితాల్లో అల్ఫోర్స్ ప్రభంజనం...







**కరీంనగర్ టౌన్, మే6(ది క్రైమ్ న్యూస్):** ఇటీవలే విడుదలైన ఐఐటి -జేఈఈ మెయిన్ బి.ఆర్కిటెక్చర్, బి.ప్లానింగ్ -2026 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించి సంస్థ కీర్తిని చాటారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ వివరాలను వెల్లడించారు. విజేతల వివరాలు బి.ఆర్కిటెక్చర్ విభాగంలో: ఎస్. శ్రీహిత (174వ ర్యాంకు) అత్యున్నత ప్రతిభ కనబర్చగా, పటేల్ అక్షయ (189), డి. తనుశ్రీ (227), వి. రితిక (287), ఎస్. ఆధ్య (319), టి. వెంకట నిహిత్ (903), సి. హెచ్. భీమ (1107), ఆర్. నేహగాయత్రి (1719), పి. శ్రీనిధి (1776), పి. హర్షిణి (2325), ఉమైరా సన్నున్ (2626), పి. అక్షయప్రియ (2786) అద్భుత ర్యాంకులు సాధించారు. బి.ప్లానింగ్ విభాగంలో: వి. ప్రణతి (858), పి. క్రిష (1281), ఎమ్. వివేక్ రెడ్డి (1554), ఎమ్. షాలిని (1757), రహీన్ ఉమేద (2448), జి. మహాలక్ష్మి (3053), పి. ఆదిత్యలక్ష్మి (3122) ఉత్తమ ర్యాంకులు కైవసం చేసు కున్నారు. ఈ సందర్భంగా చెర్మన్ డాక్టర్. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "పటిష్టమైన ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ ఘన విజయం సాధ్యమైంది. రాబోయే ఐఐటీ అడ్వాన్స్ పరీక్షలకు కూడా మా విద్యార్థులకు అత్యుత్తమ అధ్యాపక బృందంతో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాము. భవిష్యత్తులో వీరంతా ప్రతిష్టాత్మక ఐఐటీలలో సీట్లు సాధిస్తారన్న నమ్మకం మాకుంది" అని ధీమా వ్యక్తం చేశారు. విజయం సాధించిన విద్యార్థులను, వారికి వెన్నుముకగా నిలిచిన తల్లిదండ్రులను, బోధనా సిబ్బందిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికను విజయవంతం చేద్దాం 13 కోట్లతో రీ-టెండర్

- మార్కెట్ కమిటీ సభ్యులతో పనులకు శంకుస్థాపన చైర్మన్ శివానందం



**సంగారెడ్డి జిల్లా (ది క్రైమ్ న్యూస్):** పటాన్ చెరు మార్కెట్ యార్డ్‌లో 168 షాటర్ల నిర్మాణానికి సంబంధించి గతంలో రూ.7 కోట్లతో కాంట్రాక్టు కుదుర్చుకున్నప్పటికీ, పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యేపూరి శివనందం ఆధ్వర్యంలో రూ.13 కోట్లతో రీ-టెండర్ నిర్వహించి, మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కొల్లూరు రాజశేఖర్, వ్యవసాయ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్‌లో 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహించారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నియోజకవర్గ రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంట రుణాలు అందుబాటులో ఉంటాయని, సహకార సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సేవలు అందుతాయని, వ్యవసాయ ఉత్పత్తుల విక్రయానికి మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని మార్కెట్ కమిటీ ఛైర్మన్ యేపూరి శివనందం తెలిపారు.

## సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పాలన వారోత్సవాలు

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం కోడిమ్యాల మండల కేంద్రంలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం ప్రగతి ప్రణాళిక రైతు వారంలో భాగంగా, జిల్లా సహకార శాఖ కొడిమ్యాల మండల సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రజా పాలన వారోత్సవాల సందర్భంగా. నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు కొడిమ్యాల రైతు వేదికలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు, గ్రామ సర్పంచులు, రైతులు, సహకార సంఘాల సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు: భాస్కర్, జిల్లా వ్యవసాయ అధికారి, స్పెషల్ ఆఫీసర్ శ్రీ రమేష్, శ్రీమతి పి. జ్యోతి, ఎంఏఓ కొడిమ్యాల, శ్యామ్ ప్రసాద్, మండల ఉద్యానవన అధికారి, శ్రీ ఎ. మల్లేశం, అసిస్టెంట్ రిజిస్ట్రార్, కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్, ఏఈఓలు, సహకారసంఘాలకార్యదర్శులు సిబ్బంది. ఈ అవగాహన సదస్సులో రైతులకు సహకార సంఘాల ద్వారా అందిస్తున్న సేవలు, వ్యవసాయ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు గ్రామీణ వ్యవసాయ రంగ బలోపేతంలో సహకార సంస్థల పాత్రపై అవగాహన కల్పించబడింది. అధికారులు, రైతులు, సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో లాడ్జ్ యజమానులకు పోలీసుల హెచ్చరిక



**ధర్మపురి, మే 6, (ది క్రైమ్ న్యూస్):** ధర్మపురిలో లాడ్జ్ యజమానులకు పోలీసుల కఠిన మార్గదర్శకాలను అమలు చేస్తున్నట్లు సిఐ రామ్ నర్సింహారెడ్డి తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ పరిధిలోని లాడ్జ్ యజమానులతో ధర్మపురి పోలీసు వారు బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ భద్రత మరియు శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా లాడ్జ్ యజమానులు తప్పనిసరిగా అనుసరించవలసిన మార్గదర్శకాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. లాడ్జ్‌లలో గదులు కేటాయించే ముందు ప్రతి అతిథి నుండి ఆధార్ కార్డు లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా సేకరించి, వాటి వివరాలను రికార్డు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, లాడ్జ్ ప్రాంగణమంతటా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం సక్రమంగా పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మార్గదర్శకాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులకు గదులు కేటాయించడం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నదని, లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న లాడ్జ్ యజమానులు పోలీసు శాఖ సూచనలను కచ్చితంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ధర్మపురి పట్టణ ప్రాంత ప్రతినిధులు, లాడ్జ్ ఓనర్లు, అధికారులు పోలీసులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: నల్లగొండ తిరుపతి గౌడ్



**మానకొండూర్, మే6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంటలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన బండి మునీందర్ గౌడ్ కుటుంబాన్ని గౌడ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు నలగొండ తిరుపతి గౌడ్ బుధవారం పరామర్శించారు. నిరుపేద గీతా కార్మికుడు బండి మునిందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజవర్గ ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్, సర్పంచులు బుర్ర శ్రీకాంత్ గౌడ్, పారునంది కిషన్ మాజీ సర్పంచ్ కొత్తూరు జగన్ గౌడ్ తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.

## జీతాలు లేక గ్రామపంచాయతీ కార్మిక సిబ్బంది తీవ్ర ఇబ్బందులు



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా సోమవారం చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలంలోని పలు గ్రామాలలో పారిశుద్ధ కార్మికులకు జీతాలు లేకపోవడం వల్ల మండలంలోని గ్రామ పంచాయతీలలో కార్మిక సిబ్బంది. తీవ్ర ఇబ్బందులు. ఎదుర్కొంటున్నారని మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు తెలిపారు. 18 నెలల క్రితం సాధారణ నిధుల నుండి జారీ చేసిన చెక్కులు చెల్లనందున, జీతాలు చెల్లించాలని ఆయన గౌరవనీయ సర్పంచులను అభ్యర్థించారు. గ్రామ పంచాయతీలు వసూలు చేసే ఇంటి పన్ను నుంచి చెల్లించే జీతాలను కూడా రద్దు చేయడం విషాదకరమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, గత డిసెంబర్ నుంచి సిబ్బంది జీతాలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కాకుండా సాధారణ నిధుల నుంచి. చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఒక సర్క్యులర్ జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జీతాలు ఆదాయాన్ని మించిపోతున్నందున, సాధారణ నిధుల నుండి జీతాలు చెల్లించడం సాధ్యం కాదని, ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేయకపోతే చిన్న గ్రామ పంచాయతీలు, పారిశుధ్య కార్మికుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాత్రి, శనివారంపేట ఎంపీటీసీ అనసూయ, సర్పంచ్ ఐలయ్య, ఎంపీటీసీ సభ్యులు పిల్లా మల్లేశం, మళ్ల మల్లయ్య పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ 18 వ వార్డులో మంచినీటి బోర్ సమస్యను పరిష్కరించాలి





**మధిర ప్రతినిధి, మే 5 (ది క్రైమ్ న్యూస్):** మధిర మున్సిపాలిటీ18 వ వార్డు లో ఉన్నటువంటి ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం లో భాగంగా మంచి నీటి బోర్ పంపుని కలుపుకున్న వైనం. ఎండాకాలం లో స్థానిక ప్రజలు వాడుకునే బోర్ పంపుని తీసేపించి మోటర్ బిగించారు. బుధవారం నాడు మున్సిపాలిటీ కమిషనర్‌కి స్థానికులు అందరూ కలసి వినతి పత్రం అందజేశారు. అధికారులు చర్యలు తీసుకొని మా సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాగరాజు కృష్ణవేణి, అంకిరాజు, భాస్కరాచారి, శింబు, వాణి రహీం పగిడిపల్లి వినోద్, పొరపాటు సురేష్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రదాని బహిరంగ సభను విజయవంతం చేయాలి: గుగ్గిళ్ళపు రమేష్



**మానకొండూర్, మే6 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గుగ్గిళ్ళపు రమేష్ హాజరై మాట్లాడుతూ.... మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో ఈనెల 10న తెలంగాణలో జరిగే మొట్ట మొదటి బహిరంగ సభకు రాష్ట్రంలో రామరాజ్య స్థాపనకు డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటుకు దిశగా కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు దూలం కిరణ్, మియాపురం లక్ష్మణ చారి, రాపాక ప్రవీణ్, శీలం కుమార్, మార్కొండ రమేష్ పటేల్, రమణయ్య, పోచంపల్లి శ్రీనివాస్, ఎద్దులాపురం అశ్విన్ తేజ, కత్తి ప్రభాకర్ గౌడ్, ప్రదీప్ యాదవ్, తంగళ్ళపల్లి సంపత్, కిరణ్ రెడ్డి కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## గాంధీ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కొరకు భూమి పూజ



**మధిర ప్రతినిధి, మే 5 (ది క్రైమ్ న్యూస్):** మధిర నియోజకవర్గం చింతకాని మండలం గాంధీ నగర్ గ్రామంలో బుధవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి. వెంకటేశ్వరరావు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు జిల్లా నాయకులు. చింతకాని మండల అంబేద్కర్ స్వచ్ఛంద. సేవా అధ్యక్షులు అంబేద్కర్ నాగరాజ్ గాంధీనగర్ సర్పంచ్ ఓర్సు వీరభద్రం ఉప సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు. అంబేద్కర్ స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి ఈ యొక్క విగ్రహానికి 2,000 అంబేద్కర్ నాగరాజ్ డొనేషన్ అందజేశారు. గ్రామ పెద్దలు మహిళలు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

# అసలు మనిషి పుట్టుకకు అనర్హుడే బండి సంజయ్....!

- కెటిఆర్‌కు బండి సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి: మాజీ ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్,మే6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ..... పిఎంజెలో దొంగలువడ్డా ఎవరు స్పందించలేని నేపథ్యంలో కేటీఆర్ బాధితులను పరామర్శించి శాంతి భద్రతలపై సీఎంకు ఎంత బాధ్యత ఉంటుందో బండి సంజయ్ కూడా అంతే బాధ్యత ఉంటుందని గుర్తు చేస్తూ ప్రజలు మాట్లాడుకుంటున్న విషయాన్నే ప్రస్తావించారే తప్పా ఎవరినీ దూషించలేదన్నారు.హిందూ సంస్కృతిపై మాట్లాడే బండి సంజయ్ జరిగిన ఘటనపై రేవంత్ రెడ్డిని విమర్శించకుండా కేటిఆర్ ను అవమానించడం బాధాకరమని అసలు మనిషి పుట్టుకకు అనర్హుడే బండి సంజయ్ అంటూ మండిపడ్డారు.దురవాట్లు ఎవరికున్నయో చిన్న పిల్లవాన్ని అడిగినా చెప్తారని,వినోద్ చేసిన స్మార్ట్ సిటీని నేను చేశానంటూ చేప్పుకోవడం సిగ్గుచేటంటూ బండి సంజయ్ తక్షణమే కేటిఆర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు జరగలేదని నేటి ప్రభుత్వం వచ్చి రెండున్నర కేంద్రలో శాంతిభద్రతలకు క్షీణించి పోయాయని కేటీఆర్ విమర్శించారు అన్నారు.2023 మే6న రైతు డిక్లరేషన్ పేరుతో అబద్దపు హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇన్ని రోజులవుతున్నా రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. తెల్లారి లేస్తే కత్తెర్లవట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తూ పోటోలకు ఫోజులిచ్చాడే తప్పు ఇంతవరకు కొనుగోళ్లు ప్రారంభం కాలేదని, పొద్దుతిరుగుడు పంట పండించుడు 3నెలలు పడితే అమ్ముడానికి 3నెలలు పడుతుందన్నారు. కొనుగోళ్లలో నువ్వంటే నువ్వంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



దోబూచులాడుతున్నారని ఎకరానికి 40క్వింటాళ్ళు పండుతుండగా 26క్వింటాళ్ళే కొంటూ నెలలు గడుపుతుంటే ప్రైవేట్ వ్యక్తులే కొంటున్నారన్నారన్నారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యం మూలాన గద్దపాకలో ఐలయ్య అనే రైతు గుండే ఆగి మరణించాడని, రైతు కుటుంబిన్ని ఎమ్మెల్యే కనీసం ఓదార్చలేదని ఆవేదన చెందతూ త్వరితగతిన దాన్యం కొనుగోల్ళు చేపట్టే కుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని రసమయి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాయకులు శాతరాజు యాదగిరి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, గంప వెంకన్న, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నెల్లి మురళి, పిట్టల మధు, కోంద్ర సాయి శేఖర్, ఆడెపు రమేష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రి కాదు దైవ ద్రోహి మంత్రి

- బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు బాస్కర్

**ధర్మపురి, మే 6, (ది క్రైమ్ న్యూస్):** కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రి కాదు దైవ ద్రోహి మంత్రిగా మేము భావిస్తాశీ అని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు బాస్కర్ అన్నారు. జై శ్రీరామ్ అంటే డబ్బులు వస్తాయా అని మాట్లాడినటువంటి దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన వాక్యాలను ఖండిస్తూ బుధవారం ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద కొండ సురేఖ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి అయినటువంటి కొండ సురేఖ హిందూ దేవి దేవతల గురించి రాముడు గురించి జై శ్రీరామ్ అంటే డబ్బులు రాలుతున్నాయా అని అనుచిత వాక్యాలు చేసినటువంటి వాక్యాలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. కొండా సురేఖ దేవాదాయ శాఖ మంత్రి కాదు దైవ ద్రోహి మంత్రిగా మేము భావిస్తున్నట్లు వారు స్పష్టంచేశారు. కేవలం మైనార్టీ ఓట్ల కోసం ఈ విధంగా దిగజారి మాట్లాడడం ఇది మంచి పద్ధతి కాదని హిందువులను హిందువుల మనోభావాలను దెబ్బతీసే నటువంటి వాళ్ళందరి చరిత్ర ఈనులుగా మిగిలిపోతారని కొండా సురేఖ కూడా అదే దారిలో వెళ్తున్నారని అదే దైవ నిర్ణయం అని అన్నారు. హిందూ దేవుళ్ల మీద, సనాతన ధర్మం మీద విశ్వాసంలేని వ్యక్తులు అహంకారపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని బాస్కర్ ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఇలాంటి వ్యాఖ్యలు చేసిన డీఎంకే నేతలు స్టాలిన్, అతని కొడుక్కు తమిళనాడు ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో గమనించాలని, బెంగాల్ లో కూడా మమతా బెనర్జీ హిందువుల మీద, హిందూ ధర్మం, సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలకు తగిన మూల్యం చెల్లించుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేరళలో అయ్యప్ప స్వామి మీద కూడా అనుచిత వాక్యాలు చేసిన పిసరన్ విజయ్ మొన్నటి ఎలక్షన్లో తగిన మూల్యం చెల్లించుకున్నారని జై శ్రీరామ్' నినాదాన్ని పైసలతో పోల్చుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలపై విషం చిమ్మిన వైనం చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు.హిందూ దేవుళ్లంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చులకన భావానికి ఈ అహంకారపూరిత మాటలే సజీవ నిదర్శనం, పవిత్రమైన దేవాదాయ శాఖకు మంత్రిగా ఉండి దైవాన్నే అవమానించడం దారుణంగా ఉందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ దేవుళ్లను కించపరచడమే



కాంగ్రెస్ నాయకుల అసలు నైజం అని వారు విమర్శించారు. శ్రీరాముడిని అపహాస్యం చేసిన కొండా సురేఖకు దేవాదాయ శాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత ఏమాత్రం లేదని తెలిపారు. శ్రీరాముడిని కించపరిచిన కొండా సురేఖ తక్షణమే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరారు. అలాగే మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన సందర్భంగా సహనం కోల్పోయి పిచ్చోళ్ళ మాదిరిగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని రాబోయే రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం పాటు పడుతుందని కాంగ్రెస్ నాయకులకు చేయించుకున్న సర్వేలు చూసి ఇష్టానుసారంగా మాట్లాడడం జరుగుతుందని ఇది మంచి పద్ధతి కాదని ఇలాగే హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరిశీచారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు స్తంభంకాడి శ్యాం, పల్లెర్ల సురేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి తీర్మాందాస్ సత్యనారాయణ, బీజేవైఎం నాయకులు మండలోజీ సూరజ్, ఉపాధ్యక్షులు అప్ప మల్లేష్, సుంకు మధుసూదన్, బాకీ అనిల్, కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, కోశాధికారి సంఘీ రాజేష్, బాకీ రాజేష్ సోమిశెట్టి శివ సాయి, శ్యామ్ రావు నాగులు మామిడి రంజిత్, కొత్తకొండ రాజు, సోషల్ మీడియా ఇన్చార్జి కాశెట్టి హరీష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** కామేపల్లి మండలంలో శాశ్వత సాగునీటి పరిష్కారం కొరకు కృషిచేసిన వ్యవసాయ శాఖ మాత్యులు, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు మాజీ జెడ్పిటిసి మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, మాజీ పీఎస్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆర్ ఎం రవి, మాజీ ఎంపీటీసీ గ్రబు నాయక్ తదితరులు మంగళవారం నాడు హైదరాబాదులో తుమ్మల నివాసంలో స్వయంగా మంత్రిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగునీటి రంగానికి బలాన్ని ఇచ్చే బుగ్గ వాగు ఎడమ వరద కాలువ పనులు సవరించిన అంచనాలకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలియజేయుటకు, కామేపల్లి మండలంలోని 25 కుంటలకు 2019 ఎకరాల ఆయకట్టు కు 24 గ్రామాలకు పూర్తిస్థాయిలో సాగునీటి సమస్యకు పరిష్కారం, అదేవిధంగా రఘునాథపాలెం మండలంలో మొత్తం 13 గ్రామాలకు 31 చెరువులు బుగ్గ వాగు ద్వారా నిండే అవకాశం ఉందని, దీని ద్వారా సాగునీటి రంగానికి శాశ్వత పరిష్కారం చూపిన తుమ్మల కృషి, మరియు పట్టుదల కు



కామేపల్లి మండల ప్రజలు వారి మేలును ఎప్పటికీ మరచిపోరని, అంతేకాకుండా గతంలో కూడా కామేపల్లి మండలంలో అనేక రోడ్ల తో పాటు, ఇల్లందు నియోజకవర్గంలో అధ్వానంగా ఉన్న రోడ్ల పరిస్థితిని చూసి, నక్సలిజం ప్రాబల్య ప్రాంతాలలో, ఎవరు చేరుకోలేని ప్రాంతాలలో కూడా ధైర్యంగా ప్రాణాలకు తెగించి పర్యటించి రోడ్లు వేయించిన ఘనత వారికే దక్కిందని వారు తెలిపారు.

# 23వ డివిజన్ అభివృద్ధికి చిరునామా... మక్బూల్ సేవలు అభినందనీయం

- పువ్వాడ అజయ్ అడుగుజాడల్లో ప్రజాసేవకు కొత్త నిర్వచనం ఇచ్చిన నేత
- "నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే ఉంటా" :ఎస్.కె. మక్బూల్

**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్ ):** పట్టణం లో లోని 23వ డివిజన్ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందిన మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆయన పదవీకాలం ముగిసిన సందర్భంగా ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఘన అభినందన సభ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరై పుష్పగుచ్చాలు, శాలువాలతో మక్బూల్‌ను సత్కరించారు. సభ అంతా అభిమానంతో, భావోద్వేగంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ 23వ డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడిపించిన నాయకుడు మక్బూల్ అని ప్రశంసించారు. రాజకీయాల్లో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతూ, ప్రజల సంక్షేమాన్నే ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ఆయన సేవలు అభినశీదనీయమని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలకు అండగా నిలిచి ఉచిత మందుల పంపిణీ, వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, అంగన్‌వాడీల అభివృద్ధి, పార్కుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ముఖ్యంగా కమ్యూనిటీ హాల్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో మక్బూల్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. అనంతరం మాజీ కార్పొరేటర్ షేక్ మక్బూల్ మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. 'నా కుటుంబానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, నా డివిజన్ ప్రజలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాను. ప్రజల ఆశీస్సులు, నాయకుల ప్రోత్సాహమే నా రాజకీయ ప్రస్థానానికి బలం,' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సహకారంతోనే అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టగలిగానని చెప్పారు.'నేను పార్టీ మారే ప్రసక్తే లేదు. నా శ్వాస ఉన్నంతవరకు గులాబీ జెండా నీడలోనే కొనసాగుతాను,' అంటూ బీఆర్ఎస్ పట్ల తన నిబద్ధతను స్పష్టం చేశారు. ప్రజల సేవలో ఎల్లప్పుడూ




ముందుంటానని, పదవి ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేయడం ఆపబోనని హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్ షేక్ మహబూబ్ అభినందన సభలో ఏర్పాటు చేసిన 23వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన ఫోటో ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మక్బూల్ స్నేహితులు షేక్ ఇస్మాయిల్, గడ్డం లింగమూర్తి, సభాధ్యక్షులు రాంరెడ్డి, లియావత్ అలీ, కన్నోజు కిరణ్ కుమార్, సయ్యద్ షఫీ, స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఎస్ కే ఇలియాస్, ఎస్కే లాల, కరీముల్లా, సలీం, అజ్జు, 21 వ డివిజన్ అధ్యక్షులు ఉస్మాన్, మునాఫ్, జాకీర్, ఎంపీజే అధ్యక్షులు ఖాసిం విశ్రాంత డ్రైవర్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు హకీమ్, బి ఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నసీర్, మహిళ సంఘం నేతలు ఎల్ ఝాన్సీ, సలీమా బేగం, జ్యోతి, విమల, ఆర్పీ మహేశ్వరి, బతుకమ్మ, శ్రీలత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీచే ఆనందోబ్రహ్మ ఛాలెంజ్ కరపత్ర అవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఖమ్మం కోర్టులో గౌరవ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి చే ఆనందోబ్రహ్మ చాలెంజ్ కరపత్రవిష్కరణ జరిగింది. ఈ ఛాలెంజ్ లో ప్రతి ఒక్కారు పాల్గొని మనలో ఉన్న ఆనంద స్వరూపాన్ని ఆనంద వ్యక్తిని వెలికిదీసి తద్వారా ఆనంద సమాజాన్ని నిర్మించుకుని అభివృద్ధితో పాటుగా ఆనందంతో శాంతి విశ్వ ఆనంద కుటుంబం తో సాధించవచ్చునని, అంతర్లీనంగా దాగి ఉన్న ఆనందో బ్రహ్మ శక్తిని తెలుసుకోవడమే ఛాలెంజ్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఛాలెంజ్ నిర్వాహకులు మరికంటి వెంకట్ అడ్వకేట్ తెలియజేసిన అనంతరం ఈ ఖమ్మం ఎంపీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడ్లపల్లి రమేష్ సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, దేవికి శ్రీనివాస్ గుప్తా, దిలీప్ చౌదరి, ఇంకా తదితరులు పాల్గొన్నారు ఛాలెంజ్ విజేతలకు నగదు ప్రోత్సహకా నగదు బహుమతులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లక్షలాది రూపాయలు గెలుచుకోవచ్చని, ఈ ఛాలెంజ్ కి ప్రపంచ వ్యాప్త తెలుగు ప్రజలందరూ అర్హులేనని ,ఆనందోబ్రహ్మ చాలెంజ్ ని హైదరాబాదు లాఫ్టర్ యోగ నేషనల్ యూనివర్సిటీ, తెలంగాణ యోగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లుగా బాధ్యులు మరికంటి వెంకట్ అడ్వకేట్ పేర్కొన్నారు.

# ఆడబిడ్డ వివాహానికి సర్పంచ్ ఆర్థిక భరోసా

- ఎన్నికల హామీ అమలులో సర్పంచ్ ముందడుగు - పెళ్లి కానుకగా 5016 అందజేత - జీలకుంటలో మానవతా స్పర్శ



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలు ఎన్నో సవాళ్లతో సాగుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జీలకుంట గ్రామ సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన దార గోపాల్ సరోజన దంపతుల కుమార్తె దార అఖిల వివాహ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి దంపతులు 5016 నగదును పెళ్ళికానుకగా మండపంలో అందజేశారు. పసుపు కుంకుమల కింద ఇచ్చిన ఈ ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి పెద్ద తోడ్పాటుగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించిన సర్పంచ్ ఇప్పుడు ఆ మాటను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామాభివృద్ధి తో పాటు సామాజిక బాధ్యతను గుర్తించిన నాయకత్వం ఇదే అని స్థానికులు కొనియాడుతున్నారు. పేదలకు అండగా నిలుస్తూ హామీలను నెరవేర్చే నాయకత్వం గ్రామ ప్రజలకు నమ్మకాన్ని పెంచుతోంది. జీలకుంట గ్రామంలో సర్పంచ్ చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పంటల మార్పిడితోనే రైతులకు అధిక లాభాలు: మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు



**సుల్తానాబాద్, మే 06(ది క్రైమ్ న్యూస్):** పంటల మార్పిడి పద్ధతుల ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. బుధవారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశం, తెలంగాణ గీతంతో ప్రారంభమైన ఈ సదస్సులో ఈ-నామ్ విధానం, గోదాముల్లో నిల్వలు , కనీస మద్దతు ధరల గురించి చైర్మన్ వివరించారు. మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి నారా మనోహర్ ధాన్యం ఆరబెట్టే యంత్రాలు, తేమను కొలిచే పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. సుల్తానాబాద్ పి ఎ సి ఎస్ చైర్మన్ గిరిశ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణ సదుపాయాలను ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు భూసార పరీక్షలు, ఎరువుల పొదుపు ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు మెళకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పైడితల్లి, మార్కెట్ కమిటీ సభ్యులు కందునూరి పోచన్న, బొజ్జ మల్లయ్య, అమినోదిన్, ఇల్లందు శ్రీనివాస్, పి ఎ సి ఎస్ సభ్యుడు ఓదెలు, పెద్ద సంఖ్యలో మహిళా రైతులు పాల్గొన్నారు.

## వీటిని మీ డైట్‌లో చేర్చుకుంటే.. ఖచ్చితంగా బరువు తగ్గుతారు..

భారతీయ వంటకాల్లో ఉపయోగించే మసాలాలు చాలా ఫేమస్. వీటిని కేవలం వంటలకు మాత్రమే కాకుండా..ఇతరఆరోగ్యప్రయోజనాలుకూడాఉన్నాయి. పూర్వం మందులు సరిగ్గా లేనప్పుడు..వీటినే చికిత్సకు ఉపయోగించేవారు. ఈమసాలాల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలను పలు రకాల ఆహార పదార్థాల్లో ఉపయోగిస్తూ ఉంటారు. లవంగాల్లో ఎన్నో ఆరోగ్య కరమైన పోషకాలు ఉన్నాయి. వీటితో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. లవంగాల్లో పలు రకాల యాంటీ ఆక్సిడెంట్లు కూడా లభ్యమవుతాయి. లవంగాలు తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. దీని వల్ల పలు రకాల సీజనల్ వ్యాధులతో పోరాడే శక్తి లభిస్తుంది. లవంగాలతో నోటి ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరచుకోవచ్చు. దంతాలు, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసన తగ్గించుకోవచ్చు.లవంగాల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో... శరీరంలోని ఫ్రీ రాడికల్స్ సమస్యను తగ్గించుకోవచ్చు. వీటితో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటీస్ వంటి వాటిని కంట్రోల్ చేయవచ్చు.లవంగాలతో ముఖ్యంగా బరువు కూడా తగ్గొచ్చు. వెయిట్ లాస్ అయ్యేందుకు చాలా రకాలుగా లవంగాలను యూజ్ చేయవచ్చు. రాత్రి పడుకునే ముందు గ్లాస్ నీటిలో రెండే లేదా మూడు లవంగాలను వేసి.. ఉదయం తాగాలి. అదే విధంగా లవంగాలను పొడిలా చేసుకుని.. గోరు వెచ్చని నీటిలో కలిపి అయినా తీసుకోవచ్చు. లవంగాలతోటీకూడా తయారు చేసుకుని తాగవచ్చు. ఇలా ఎలా తీసుకున్నా వెయిట్ లాస్ అవుతారు.

# మానవాళి విముక్తి సిద్ధాంతమే మార్క్సిజం

**● సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**



**ఖమ్మం ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** సమస్త ప్రజలను దోపిడీ నుంచి విముక్తి చేసే సిద్ధాంతమే మార్క్సిజం అని సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు.స్థానిక సుందరయ్య భవనంలో సిపియం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన మార్క్సిజం సమకాలీనత సవాళ్ళు అనే అంశంపైన జరిగిన చర్చా కార్యక్రమంలో ముఖ్య వక్తగా ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్ల్ మార్క్స్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించి మార్క్సిజం ప్రాధాన్యత గురించి వివరించారు. పెట్టుబడిదారీ సమాజంలో ఆర్థిక సంక్షోభం రోజు రోజుకు తీవ్రమవుతోందని ఆయన అన్నారు.ఇప్పుడు ఇది యుద్ధ రూపంలో ప్రపంచాన్ని కబళించేలా ప్రమాదకరంగా మారుతోందని తెలిపారు. ఇది ఒక దేశానికి ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితమైన సమస్య కాదని, ఇది ప్రపంచ వ్యాపిత సమస్య అని తెలిపారు. దీని వలన నిరుద్యోగం,ధరల పెరుగుదల విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అంకెలు, జీడీపీ లెక్కలలో దేశ దేశాల ఆర్థిక వ్యవస్థలు బలపడుతున్నట్లు పెట్టుబడిదారీ మీడియా సంస్థలు, మేధావులు ఊదరగొడుతున్నారని ఇదంతా తప్పుడు ప్రచారమని ఆయన తెలిపారు. ప్రజల యొక్క కొనుగోలు శక్తి తీవ్రంగా తగ్గిపోతోందని దీంతో ప్రజలు కనీస అవసరాలను కూడా తీర్చుకునేందుకు అవసరమైన వస్తు సేవలను వినియోగించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభ కాలంలో ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అయితే అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు ప్రజలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసే పనిలో ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు ఇలానే పెట్టుబడుదారుల, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ప్రయోజనాల కోసమే పని చేస్తాయని, ప్రజలను దోచుకునే వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తాయని మార్క్స్ చేసిన విశ్లేషణను ఆయన వివరించారు. సమాజంలో అందరికీ సౌకర్యవంతమైన జీవన ప్రమాణాలు అందాలంటే దోపిడి వర్గ పెట్టుబడిదారీ సమాజంలో అది సాధ్యం కాదని ఆయన తెలిపారు. ఏయే బడా వ్యాపారవర్గాలు, కార్పొరేట్ కంపెనీలైతే ప్రజల శ్రమను జ్ఞానాన్ని దోచుకొని సంపదను తమ ఇళ్ళకు తరలిస్తున్నాయో ఆ వర్గాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడినప్పుడే సమస్త సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ పోరాటాన్నే మార్క్స్ వర్గ పోరాటం అన్నారని , వర్గ పోరాటం ద్వారానే ప్రజలందరికీ అనుకూలమైన మంచి సమాజ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విషయాలను ఎప్పటికప్పుడు ప్రజలకు ఓపికగా వివరిస్తూ, చైతన్య పరుస్తూ వారిని వర్గ పోరాటాలకు సిద్ధం చేయడమే కమ్యునిస్టుల కర్తవ్యం అని ఆయన స్పష్టం చేశారు. కమ్యునిస్టులు నిరంతరం పాలక దోపిడీ వర్గాలకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తూ ఉంటారు కాబట్టే వారి శక్తిని తగ్గించే ప్రయత్నం చేస్తారని అన్నారు. అందులో భాగంగానే ఎన్నికలలో కమ్యునిస్టులను ఓడించడం కోసం అన్ని రకాల దోపిడీ వర్గ పార్టీలు ఏకం అవుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కమ్యునిస్టులకు ఓట్లు సీట్లు కూడా తగ్గుతాయని ఇది సాధారణ విషయమని తెలిపారు. అయితే కమ్యునిస్టుల బలం కేవలం ఓట్లు సీట్లలో మాత్రమే ఉండదని వారి బలం ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించే కృషిలో ఉంటుందని అన్నారు. ఈ పనిని ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా, ప్రజలను అంటి పెట్టుకొని వారిని కుల మత ఇతర విభజన వాదాలకు అతీతంగా ఐక్య పరచడం ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ తరహా సిద్ధాంత కార్యాచరణ విశ్లేషణను కార్ల్ మార్క్స్ చాలా స్పషంగా తన రచనలో చేశారని అన్నారు. ఈ అవగాహనతో ప్రజలతో మమైకమై ప్రజల కోసం పని చేయడం ద్వారానే కార్ల్ మార్క్స్ కు నిజమైన నివాళి అర్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపియం సీనియర్ నాయకులు యం.సుబ్బారావు, సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, విద్యా విభాగం నాయకులు బోడపట్ల రవీందర్ , రఫీ తదితరలు పాల్గొన్నారు.

# మోడి సభకు మండలం నుండి బారీ ఎత్తున తరలిరండి

**ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి**



**గన్నేరువరం,మే6(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో బిజెపి మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... ఈ నెల 10న జరిగే ప్రధాని మోదీ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలపై ఉందని, ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే జిల్లా పార్టీ లనే ఆలోచనతో ఉన్నదని, ఆ దిశలో నే గన్నేరువరం మండలం నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయడానికి బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. సభకు స్వచ్ఛందంగా తరలే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. 3వ సారి ప్రధానిగా మోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారని తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్న నేపథ్యంలో బీజేపీ నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలని కోరారు. సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి మండలంలోని ఆయా గ్రామాల్లోని వార్డులలో గోడలపై చేతి వ్రాతలు రాయించాలని సూచించారు. ప్రధాని మోడీ సభ విజయవంతంతో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోయి, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి గాలి వీచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. మండలాధ్యక్షుడు తిప్పర్తి నికేశ్ మాట్లాడుతూ.... 10న హైదరాబాదులో జరిగే ప్రధాని మోడీ సభకు గన్నేరువరం మండల బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లడానికి సిద్ధమలడమే కాక 12న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర విజయవంతానికి మండల బిజెపి శ్రేణులు తగిన కృషి చేయాలన్నారు. నాయకులు బండి తిరుపతి, అటికం రాంచంద్రం, పుల్లెల రాము, మచ్చ బాలరాజు,మచ్చ సాయికృష్ణ, బొమ్మడి సురేందర్ రెడ్డి, పుల్లెల జగన్, సందవేణి ప్రశాంత్, గూడూరి జగన్, మునిగంటి లింగయ్య,గాజ నర్సింహాస్వామి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పాత కమిటీలు రద్దు, నూతన కమిటీల కసరత్తు

**● ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకునిగా కొరివిఅరుణ్ కుమార్ నియామకం ● ఉత్తర్వులు జారీ చేసిన టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలిపిన కొరివి అరుణ్ కుమార్**



**కరీంనగర్ టౌన్, మే6(ది క్రైమ్ న్యూస్):** టీపీసీసీ ఎస్సీ సెల్ నూతన కమిటీల నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకునిగా కరీంనగర్ జిల్లా మాజీ ఎస్సీ సెల్ ఛైర్మన్ కొరివి అరుణ్ కుమార్ ని నియమిస్తూ టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ఏఐసీసీ ఎస్సీ విభాగం నేషనల్ ఛైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర, జిల్లా ఎస్సీ విభాగ కమిటీల పునర్వ్యవస్థీకరణ జరుగుతోందని నియామక ఉత్తర్వులలో పేర్కొన్నారు.టీపీసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్గా నియమితులైన అనంతరం డా. కవ్వంపల్లి సత్యనారాయణ పాత కమిటీలను రద్దు చేసి, నూతన జిల్లా కమిటీల నియామక ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకునిగా కొరివి అరుణ్ కుమార్ 9542115211ని నియమించారు. కొరివి అరుణ్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించి, ఆయా జిల్లాల డీసీసీ అధ్యక్షుల అనుమతితో స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశాలు నిర్వహించి, నూతన రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగంలో, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఛైర్మన్ పదవులను ఆశించే అర్హత, ఆసక్తి గల కాంగ్రెస్ నాయకుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు. అనంతరం నియామకానికి సంబంధించిన నివేదికను టీపీసీసీ ఎస్సీ విభాగం ఛైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి అందజేస్తారు.కావున రాష్ట్ర, జిల్లా ఎస్సీ విభాగాల్లో వివిధ నాయకత్వ పదవులను ఆశిస్తున్న నాయకులు తమ జిల్లా పరిశీలకుడైన కొరివి అరుణ్ కుమార్ ని సంప్రదించి, తమ బయోడేటా దరఖాస్తులను అతి త్వరలో సమర్పించాలని ఉత్తర్వులలో కోరారు.కాగా తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కొరివి అరుణ్ కుమార్ టిపిసిసి ఎస్ సి విభాగం ఛైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధిపై కీలక సమీక్షా సమావేశం...



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోన్ కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి పాల్గొనగా, పీఏసీ ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యధిక జనాభా, ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతమని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు లింక్ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. అపర్ణా హిల్ పార్క్ నుంచి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వరకు జాతీయ రహదారికి అనుసంధానించే లింక్ రోడ్, అలాగే ముంబాయి జాతీయ రహదారి (ఎన్హెచ్--65) నుంచి బీహెచ్ఈఎల్ కల్వర్ట్ ద్వారా శ్రీదేవి థియేటర్ రోడ్కు కలిపే మార్గాలను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని కోరారు. ఈ రోడ్లు పూర్తయితే ట్రాఫిక్ తగ్గి, ప్రజల సమయం, ఇంధనం ఆదా అవుతుందని తెలిపారు. చందానగర్, బొటానికల్ గార్డెన్ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాలని సూచించారు. ఇవి ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, పాదచారులకు భద్రతను కల్పిస్తాయని అన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అవసరమైన నిధులను సకాలంలో మంజూరు చేయాలని అధికారులను కోరారు. సీసీ రోడ్లు, రోడ్ల మరమ్మత్తులు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చెరువుల సుందరీకరణలో భాగంగా పటేల్ చెరువు, గంగారాం చెరువు, అలీ తలాబ్, చాకలివాని చెరువు, గోపి చెరువులను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. అలాగే నాలాల విస్తరణ, పూడికతీత పనులను వర్షాకాలానికి ముందు పూర్తి చేయాలని, భవానిపురం నాల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందించే దిశగా కృషి చేయాలని, శేరిలింగంపల్లి అభివృద్ధి కోసం చర్యలు వేగవంతం చేయాలని ఆరెకపూడి గాంధీ తెలిపారు. ఈ విషయాలపై కమిషనర్ జి. సృజన సానుకూలంగా స్పందించారు.

## సుల్తానాబాద్లో బీజేపీ కార్యవర్గ సమావేశం..

**- మోదీ 'జనాగ్రహ సభ'ను విజయవంతం చేయాలని పిలుపు**



**సుల్తానాబాద్, మే 06(ది క్రైమ్ న్యూస్):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు మీస అర్జున్ రావు మాట్లాడుతూ.. ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ తొలిసారి తెలంగాణకు వస్తున్నారని, ఈ సందర్భంగా సుమారు రూ. 8,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా 'జనాగ్రహ సభ' పేరుతో నిర్వహించే ఈ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చా, మహిళా మోర్చా సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని, ప్రజలతో నిరంతరం సాన్నిహిత్యం పెంపొందిం చుకోవాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురువుపై శిష్యుల మమకారం

**విశ్రాంత ఉపాధ్యాయునికి ఆర్థిక సాయం**



**సుల్తానాబాద్, మే 06(ది క్రైమ్ న్యూస్):** తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఆ పూర్వ విద్యార్థులు చలించిపోయారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న గురువును ఆదుకుని తమ ఉదారతను చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ఎం.డి. వలియుద్దీన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న 1985-86 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆయన నివాసానికి చేరుకుని పరామర్శించారు. గురువుగారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న విద్యార్థులు, తమ వంతు సహాయంగా అందరూ కలిసి సేకరించిన 30,000 రూపాయల నగదును ఆయనకు అందజేశారు. "మేము ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే దానికి మా గురువులు నేర్పిన క్రమశిక్షణ, విద్యే కారణం" అని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. శిష్యుల ప్రేమకు ఉద్వేగానికి లోనైన వలియుద్దీన్.. వారందరూ ఆయురారోగ్యాలతో ఉంటూ, మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోలాడి రామ్ గోపాల్, ఎన్. నారాయణ బాబు, జె. మల్లయ్య, డీలర్ అంజయ్య గౌడ్, ఆర్. స్వామి దాస్, గడ్డం అశోక్ రెడ్డి, పన్నాల రాములు, గడ్డం శ్రీనివాస్, దొడ్ల అంజనీ ప్రసాద్, పల్లెర్ల నరేందర్, మిట్టపల్లి రామకృష్ణ, పీవీ శ్రీనివాస్, కొమురవెల్లి అశోక్, కొమురవెల్లి భాస్కర్, ఎండి ముజాహిద్, ఎండి అలీ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్లో రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్కు ఘన సత్కారం



**సుల్తానాబాద్, మే 06(ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ డిప్యూటీ డైరెక్టర్గా పదోన్నతి పొందిన అనంతరం తొలిసారి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్కు విచ్చేసిన గుగులోతు అశోక్ కుమార్ను సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, శాలువా , పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ క్రీడా రంగానికి మహర్దశ పట్టిందని, రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని నెలకొల్పుతోందని తెలిపారు. సుల్తానాబాద్ ప్రాంతాన్ని క్రీడలకు కంచుకోటగా అభివర్ణించిన ఆయన, ఇక్కడి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడం గర్వకారణమని కొనియాడారు. చిన్న వయసులోనే డిప్యూటీ డైరెక్టర్గా ఎదిగిన అశోక్ కుమార్ యువతకు ఆదర్శమని స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు అమిరిశెట్టి తిరుపతి, అంతటి శంకరయ్య, కార్యదర్శులు బైరగోని రవీందర్ గౌడ్, ఒలింపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, శెట్టి శ్రీనివాస్, రాము, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ను కలిసిన శ్రీ లక్ష్మీ నగర్ వాసులు



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై బుధవారం మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వినిపించిన కాలనీ వాసులకు మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నగర్ కాలనీలో తలెత్తిన డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ ఛైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. మంజీరా మంచినీటి సరఫరాను మెరుగుపరచడంతో పాటు కాలనీలో మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రతి కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే డివిజన్ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నగర్ కాలనీ వాసులు సాంబయ్య, నరేష్, హనుమంత్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డయాబెటిస్ పేషెంట్స్ కొబ్బరి నీళ్లు తాగొచ్చా.? నిపుణులు ఏమంటున్నారు



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మంచిదని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఎలక్ట్రోలైట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మరీ ముఖ్యంగా సమ్మర్‌లో కొబ్బరి నీళ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు రుచి విషయంలో తియ్యగా ఉంటాయి. దీంతో డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తాగ కూడదనే భావనలో ఉంటారు. ఇంతకీ డయాబెటిస్ రోగులు కొబ్బరి నీళ్లు తీసుకుంటే ఎమైనా ప్రమాదం ఉంటుందా.? నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాల కంటే కొబ్బరి నీటిలో



ఎక్కువ పోషకాలు లభిస్తాయి. ఇందులోని కొవ్వు పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. క్రమం తప్పకుండా తినే వ్యక్తులు వారి శరీరంలో పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లను పొందుతారు. లేత కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీరం నుంచి ట్యాక్సిన్లు తొలగిపోతాయి. అయితే కొబ్బరి నీళ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి డయాబెటిస్ పేషెంట్లకు మంచిది కాదనే అభిప్రాయంలో నిజం లేదని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీటిని ఎలాంటి సందేహం లేకుండా తాగొచ్చని చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో గ్లైసెమిక్ ఇండెక్స్ (జిఐ) తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. లేత కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కొబ్బరిని తాగడం వల్ల శరీరంలో డీహైడ్రేషన్ సమస్య రాకుండా చూస్తుంది. ఇక కొబ్బరి బోండ లోపల ఉండే కొబ్బరిని కూడా తినొచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందులో మెటబాలిజం మెరుగుపరచడంలో సహాయపడే అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే, క్రీమ్ తినడం వల్ల శరీర కొవ్వు తగ్గుతుంది, అందువల్ల క్రీమ్‌ను రెగ్యులర్ డైట్‌లో భాగం చేసుకోవాలి. ఇందులో మంచి కొలెస్ట్రాల్ ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

## చామదుంపలో ఉండే ఈ గుణం గుండె జబ్బులు రాకుండా అడ్డుకుంటుంది..! డయాబెటిస్‌కు బెస్ట్ ఫుడ్..!!



విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ ఇ, విటమిన్ బి 6, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉన్న చామదుంపలు చాలా ఇళ్లలో ఇష్టంగా తింటారు. దాని రుచిని ఇష్టపడని వారు కూడా ఉన్నారు. మీరు కూడా అలాంటి వారిలో ఒకరైతే, ఈ రోజు మేము దాని ప్రయోజనాలను మీకు తెలియజేస్తాము. ఇది తెలిసిన తర్వాత మీరు తప్పక మీ ఆహారంలో భాగంగా చేర్చుకుంటారు. వేసవిలో బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడంలో, అనేక శరీర సమస్యల నుండి ఉపశమనం పొందడంలో చామగడ్డను తినడం ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం. హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. చామగడ్డలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి దీని వినియోగం శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఎక్కువ ఫైబర్ తినడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. మొత్తంమీద, దీనిని తినడం వల్ల మీ మొత్తం గుండె ఆరోగ్యానికి ప్రయోజనం చేకూరుతుంది. బరువు తగ్గడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.. ఊబకాయంతో బాధపడేవారికి చామదుంపలు తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. వేసవిలో దీనిని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీకు ఎక్కువసేపు ఆకలి అనిపించదు. అదనపు కేలరీలను తీసుకోకుండా మిమ్మల్ని మీరు ఆపుకోగలుగుతారు. దీని ప్రభావం బరువులో కనిపిస్తుంది. ఈ విధంగా చామగడ్డను మీ ఆహారంలో భాగం చేసుకోవటం వల్ల బరువు తగ్గడానికి చాలా మంచిది. కళ్లకు మేలు చేస్తుంది.. బీటా-కెరోటిన్, క్రిప్టోక్సాంటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నందున చామగడ్డ తీసుకోవడం వల్ల మీ కళ్ళు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రెటీనా దెబ్బతినకుండా కాపాడతాయి. కంటిశుక్లం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో చిన్న వయస్సులోనే కంటి సంబంధిత సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టడం ప్రారంభించినట్లయితే, ఆహారంలో చామగడ్డను తరచుగా చేర్చుకోవడం మంచిది. కండరాలు, ఎముకలకు మేలు చేస్తుంది. చామదుంప రెగ్యులర్ వినియోగం కండరాలు, ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది . ఐరన్, కాపర్, మెగ్నీషియం, జింక్ వంటి అనేక పోషకాలుఈ కూరగాయలలో ఉన్నాయి. ఇది ఎముకల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంతో పాటు, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.. చాలా మంది ప్రజలు వేసవిలో తక్కువ రోగనిరోధక శక్తితో పోరాడుతున్నారు. అటువంటి పరిస్థితిలో చామదుంపను రెగ్యూలర్‌గా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్‌తో పాటు పెరిగే ఇన్‌ఫెక్షన్లతో పోరాడడంలో శరీరానికి సహాయపడుతుంది. దీని వినియోగం విటమిన్ సి లోపాన్ని కూడా తొలగిస్తుంది. ఇది ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తుంది.

# తులసి నీళ్లు రోజూ తాగితే అమృతం తాగినట్లే..! అందం, ఆరోగ్యంతో పాటు బోలెడు ప్రయోజనాలు!

యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయం టున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల



కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. అలాగే మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

## తెల్లగా ఉన్నాయ్ ఇవేం చేస్తాయిలే అనుకునేరు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..



ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదంటారు.. ఎందుకంటే.. ఉల్లిపాయల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే, ఉల్లిపాయను ఆరోగ్యానికి నిధిగా భావిస్తారు.. వాస్తవానికి ఉల్లిపాయలు లేకుండా ఏ కూరగాయల రుచి కూడా బాగుండదు.. సాధ్యమైనంత మేరకు ఉల్లి లేకుండా కూరనే వండరు.. అందుకే.. ఏదిఏమైనప్పటికీ.. ఇంట్లో ఉల్లి ఉండాల్సిందే.. ఇంకా ఉల్లిపాయను సలాడ్‌లో కూడా ఉపయోగిస్తారు. వాస్తవానికి అందరి ఇళ్లల్లో ఎర్ర ఉల్లిపాయను ఉపయోగిస్తుంటారు.. ఎర్ర ఉల్లిపాయల వలే తెల్ల ఉల్లిపాయల్లో కూడా ఎన్నో పోషకాలు దాగున్నాయి. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకోండి.. తెల్ల ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు.. జీర్ణవ్యవస్థ బలపడుతుంది : తెల్ల ఉల్లిపాయ అనేక సమస్యలను దూరం చేస్తుంది. ఈ ఉల్లిపాయను తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థను బలంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని బలపరుస్తుంది. ఇది కాకుండా, ఉల్లిపాయలో ప్రీబయోటిక్ ఉంటుంది. ఇది పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. జుట్టు సమస్యలు దూరం: తెల్ల ఉల్లిపాయ మీ జుట్టుకు చాలా మేలు చేస్తుంది. మీకు చుండ్రు సమస్య ఉంటే తెల్ల ఉల్లిపాయ రసాన్ని వినియోగించాలి. రసాన్ని తలపై అప్లై చేసి కొంత సేపటి తర్వాత తలను శుభ్రం చేసుకోవాలి. ఇంకా తెల్ల జుట్టు సమస్యతో ఇబ్బంది పడుతున్న వారు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ తగ్గుతుంది: తెల్ల ఉల్లిపాయలో చాలా పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడతాయి. మీకు కూడా చెడు కొలెస్ట్రాల్ సమస్య కూడా ఉంటే, మీరు ప్రతిరోజూ తెల్ల ఉల్లిపాయలను తినడం ప్రారంభించాలి. ఇది మీ కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది: తెల్ల ఉల్లిపాయను తీసుకోవడం వల్ల గుండె సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీలు ఉన్నాయి.. ఇది మీ రక్తపోటును పెరగకుండా చేస్తుంది.. ఇంకా రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. అందువల్ల, మీకు గుండె సంబంధిత సమస్యలు ఉంటే, మీరు తెల్ల ఉల్లిపాయలను తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.

## కేవలం రూ.20తో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి బయటపడొచ్చు.. ఎలాగో తెలుసా?



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయదు. దీంతో రకరకాల సమస్యలు మొదలవుతాయి. యూరిక్ యాసిడ్ స్ఫటికాలుగా మారి వేళ్ల కీళ్లలో ఇరుక్కుపోయి తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. అంతేకాకుండా దీని వల్ల అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో శరీరం నుంచి యూరిక్ యాసిడ్‌ను తొలగించడానికి కొన్ని ఆహార అలవాట్లు మార్చుకుంటే ఈ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. యూరిక్ యాసిడ్‌ను తగ్గించగల 5 ప్రభావవంతమైన హెూమ్ రెమెడీస్ ఇవే.. ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో ఇన్‌ఫ్లమేటరీని నివారించడమే కాకుండా, ఆక్సీకరణ ఒత్తిడిని కూడా తగ్గిస్తుంది. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిని కూడా తగ్గిస్తుంది. కాబట్టి ప్రతి రోజూ కనీసం ఒక ఉసిరికాయను తినడం అలవాటు చేసుకోవాలి. ఎండిన కొత్తిమీర ఆకులు శరీరం నుంచి యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో సహాయపడతాయి. కొత్తిమీర ఆకుల్లో యూరిక్ యాసిడ్ ను మూత్రంతో తొలగించే గుణాలు ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగిన వ్యక్తులు కొత్తిమీర టీ లేదా కొత్తిమీర నీటిని తీసుకుంటే మంచిది. యూరిక్ యాసిడ్ స్ఫటికాలను తొలగించడంలో వేప ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది. వేపలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. ఇది వాపును తగ్గిస్తుంది. అలాగే యూరిక్ యాసిడ్ సమస్యను నయం చేస్తుంది. వేప శరీరం మొత్తం నిర్విషీకరణలో కూడా బాగా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో చేపలు తినడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గించుకోవచ్చు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ఇవి మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడానికి కూడా సహాయపడుతుంది. దీని కారణంగా టాక్సిన్స్ తొలగిపోతాయి. ఫలితంగా యూరిక్ యాసిడ్ శరీరం నుంచి సులభంగా బయటికి పోతుంది. ఆయుర్వేదంలో కరక్కాయ (మైరోబాలన్)కు ప్రత్యేక స్థానం ఉంది. ఇందులో నిర్విషీకరణ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని టాక్సిన్స్, యూరిక్ యాసిడ్‌లను సులువుగా బయటకు పంపుతుంది. మైరోబాలన్ తీసుకోవడం జీర్ణక్రియకు కూడా మంచిది. దీని సహాయంతో యూరిక్ యాసిడ్ సమస్య నుంచి తేలికగా బయటపడొచ్చు. అలాగే గట్ సమస్యలు కూడా నయమవుతాయి.

## అలర్ట్.. డయాబెటిస్‌ను కంట్రోల్ చేసే ఏడు సూత్రాలు.. ఇలా చేస్తే 400 ఉన్న షుగర్ 100కు రావడం ఖాయం..



ఆరోగ్యంగా ఉండాలంటే శరీరంలో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడం చాలా ముఖ్యం. హార్మోన్ల కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు మీ శరీరంలో వేళ్లూనుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, థైరాయిడ్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు హైపో లేదా హైపర్ థైరాయిడిజానికి దారితీస్తాయి. అదేవిధంగా, ఇన్సులిన్ అనే హార్మోన్ ఉత్పత్తి కాకపోయినా లేదా సరిగ్గా పని చేయకపోయినా, రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణంగా ఉండవు. చాలా సందర్భాలలో, చక్కెర స్థాయి పెరుగుతుంది. దీనివల్ల మధుమేహం, ప్రీ-డయాబెటిస్, టైప్-2 మధుమేహం వంటి సమస్యలు వస్తాయి. మధుమేహంతో పాటు, ఇన్సులిన్ నిరోధకత కొలెస్ట్రాల్ స్థాయిలు, థైరాయిడ్ పనితీరు, రక్తపోటును కూడా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆహారం ద్వారా ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించవచ్చు.. అలాంటి ఆహార పదార్థాలు ఏంటో తెలుసుకోండి.. ఏడు సూత్రాలతో డయాబెటిస్‌కు చెక్.. మెంతులు దనియాల నీరు: మెంతులు, దనియాల నీటిని రోజూ తీసుకోవడం వల్ల ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలు అదుపులో ఉంటాయి. 1/2 టీస్పూన్ మెంతి గింజలు, 1 టీస్పూన్ దనియాలను ఒక గ్లాసు నీటిలో వేసి మరిగించి తాగండి.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. గుండెల్లో మంటగా ఉన్నా.. అజీర్ణంతో బాధపడుతున్నా ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల చాలా మేలు జరుగుతుంది. ఉసిరి అలోవెరా జ్యూస్: ఉసిరి, కలబంద రెండూ ఇన్సులిన్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఈ పానీయంలో విటమిన్ సి ఉంటుంది. ఇది ఇన్సులిన్ ఉత్పత్తి, పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఈ పానీయం రక్తంలోని అదనపు గ్లూకోజ్‌ను గ్రహిస్తుంది. సరైన పద్ధతిలో ఆహారాన్ని తినండి: ఆహారంలో సరైన మొత్తంలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు ఉండాలి. రోజు ప్రారంభంలో ఫైబర్ తీసుకోండి. ఆ తర్వాత ప్రోటీన్.. చివరకు పిండి పదార్థాలు లాంటివి తీసుకోవాలి.. అయితే. మితంగా తినడం మాత్రం మర్చిపోవద్దు.. ప్రోటీన్లు పుష్కలంగా ఉండే ఆహారం: శరీరంలో ప్రోటీన్ల లోపాన్ని తీర్చడానికి గుడ్లు, చికెన్, బాదం, కాజు, పప్పులు వంటివి తినండి.. ఇటువంటి ఆహారాలు ఇన్సులిన్ హార్మోన్ ప్రభావాన్ని పెంచుతాయి. రోజులో ఏదైనా భోజనంలో ప్రోటీన్ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే బ్లడ్ షుగర్ లెవెల్ మెయింటెయిన్ అవుతుంది. దాల్చిన చెక్క నీరు:దాల్చిన చెక్కఇన్సులిన్ నిరోధకత..రక్తంలోచక్కెర స్థాయిలను నియంత్రించడంలో గ్రేట్ గా పనిచేస్తుంది.ఈ మసాలాలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో మంటను తగ్గిస్తాయి. దాల్చిన చెక్క పొడిని వేడి నీటిలో మరిగించి తాగాలి..రోజులో ఏదో ఒకపూట ఈ డ్రింక్ తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పుష్కలంగా నీరు త్రాగండి: ఇన్సులిన్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి..వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. రోజంతా 3-4 లీటర్ల నీరు త్రాగాలి..దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉంటాం..రాత్రి భోజనం తర్వాత నడవండి: రాత్రి భోజనం చేసిన తర్వాత పడుకోకండి. రాత్రి భోజనం తర్వాత కనీసం 15 నుంచి 30 నిమిషాల పాటు నడవండి. ఇది ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.. వ్యాధి ప్రమాదాన్ని నివారిస్తుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి.



# చరిత్ర సృష్టించిన సంజూ సామ్సన్..

స్పోర్ట్స్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 రసవత్తరంగా మారిపోయింది. లీగ్ దశ ఆఖరికి చేరుకున్నా.. 10 జట్లకు కూడా ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఉన్నాయి. లక్నో, ముంబై జట్లకు కాస్త కష్టమైనా అధికారికంగా ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. ఇక ఆరంభంలో ఇబ్బంది పడ్డ చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం దూకుడు మీద ఉంది. ప్లేయింగ్ ఎలెవెన్ సెట్ అవ్వడంతో పాటు నిలకడగా ఆడుతూ ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది. మంగళవారం జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్‌పై నెగ్గిన చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో 6వ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం 10 మ్యాచ్‌ల్లో 5 విజయాలు.. 5 ఓటములతో 10 పాయింట్లు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ 6వ స్థానంలో నిలిచింది. ఇక ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ రెచ్చిపోయాడు. తద్వారా ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్ 52 బంతుల్లో 87 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 7 ఫోర్లు.. 6 సిక్సర్లు ఉన్నాయి. ఇప్పటికే రెండు సెంచరీలు బాదాడు. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున తొలి సీజన్ ఆడుతున్న సంజూ సామ్సన్ ఆరంభంలో ఇబ్బంది పడ్డా.. ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. సంజూ సామ్సన్ నిలబడి ఆడిన ప్రతిసారి కూడా చెన్నై గెలవడం విశేషం. ఇక ఢిల్లీతో జరిగిన పోరులో కార్తీక్ శర్మ (31 బంతుల్లో 41 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కలిసి అజేయమైన 3వ వికెట్‌కు 66 బంతుల్లో 114 పరుగులు జోడించాడు. ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని రికార్డును సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ఒకే జట్టుపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పిన తొలి బ్యాటర్‌గా సంజూ సామ్సన్ చరిత్ర నెలకొల్పాడు. ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన తొలి అంచె పోరులో ఆయుశ్ మాత్రేతో కలిసి సంజూ సామ్సన్ 113 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రుతురాజ్ గైక్వాడ్ కూడా ఢిల్లీపై రెండుసార్లు 100 లేదా అంతకంటే ఎక్కువ భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అయితే అతడు రెండు సీజన్లలో ఈ ఘనత సాధించాడు. సంజూ సామ్సన్‌లా ఒకే సీజన్‌లో సాధించలేదు. ఈ మ్యాచ్‌లో సంజూ సామ్సన్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 155 పరుగులు చేసింది. సమీర్ రిజ్వీ (24 బంతుల్లో 40 నాటౌట్; 4 సిక్సర్లు), ట్రిస్టాన్ స్టబ్స్ (38) మినహా మిగిలిన బ్యాటర్లు దారుణంగా విఫలం అయ్యారు. నూర్ అహ్మద్‌కు 2 వికెట్లు లభించాయి.అనంతరం లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ 17.3 ఓవర్లలో 2 వికెట్లు నష్టపోయి 159 పరుగులు చేసింది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (6), ఉర్విల్ పటేల్ (17)లు విఫలం అయినా సంజూ సామ్సన్, కార్తీక్ శర్మలు మ్యాచ్‌ను ఫినిష్ చేశారు. ఈ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ పాయింట్ల పట్టికలో 6వ స్థానానికి చేరుకుంది. ఢిల్లీ 8 పాయింట్లతో 7వ స్థానంలో కొనసాగుతుంది.





## ఎప్పుడు ఎవరికి బౌలింగ్ ఇవ్వాలో నాకు బాగా తెలుసు: రోహిత్ శర్మ

మైదానంలోకి దిగితే పరుగులు వరద పారించే స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మకు మతిమరుపు ఉంటుందని, విలువైన వస్తువులను సైతం మర్చిపోతుంటాడని తన టీమ్?మేట్స్ ఇప్పటికే అనేక సందర్భాల్లో చెప్పారు. తాజాగా అతడి మతిపరుపు విషయం మరోసారి తెరపైకి వచ్చింది. అయితే తాను వస్తువులనే మర్చిపోతానని, గేమ్ స్ట్రాటజీని కాదని, ముఖ్యమైన విషయాలు కచ్చితంగా గుర్తుంటాయని అన్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.రోహిత్ శర్మ ప్రస్తుతం ఐపీఎల్?లో బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలో అతడు ముంబయి ఇండియన్స్? జట్టు సభ్యులు సూర్యకుమార్, తిలక్ వర్మ, రికెల్టన్, జస్ప్రీత్ బుమ్రా, విల్ జాక్స్?కో కలిసి తాజాగా ఓ ఈవెంట్?లో పాల్గొన్నాడు. ఈ ఈవెంట్?లో రోహిత్ మతిమరుపుతో తాజాగా తనకు ఎదురైన సందర్భం గురించి యంగ్ బ్యాటర్ తిలక్ వర్మ షేర్ చేసుకున్నాడు. ఈసారి రోహిత్ ఫోన్ మర్చిపోయాడని చెప్పాడు. 'ఇటీవల మేం జామ్?నగర్?లోని వంతారకు వెళ్లాం. ఈ క్రమంలో రోహిత్ భయ్యా ఫ్యామిలీతోపాటు మాకంటే ముందే దిల్లీకి చేరుకున్నాడు. దీంతో నేను భయ్యాకు ఫోన్ చేస్తున్నా. కానీ లిఫ్ట్ చేయడం లేదు. అయితే నేను వంతారకు చేరుకున్నాక, 'ఫోన్ ఎందుకు లిఫ్ట్ చేయట్లేదు?' అని తనను అడిగితే 'ఫోన్ ఇంట్లో మర్చిపోయి వచ్చాను' అని చెప్పాడని అన్నాడు. దీంతో ఈవెంట్?లో ఒక్కసారిగా అంతా నవ్వేశారు.దీనిపై రోహిత్ స్పందించాడు. 'హా! నేను అప్పుడప్పుడు వస్తువులు మర్చిపోతుంటానని అంగీకరిస్తాను. ఇక్కడ కూర్చొని నవ్వుతున్నవాళ్లు కూడా ఎప్పుడో ఒక సందర్భంలో ఏదో ఒకటి మర్చిపోయే ఉంటారు. అది కామన్. కానీ, ఏ సందర్భంలో ఏది ముఖ్యమైన విషయమో అది నేను కచ్చితంగా గుర్తుపెట్టుకుంటాను. ఎప్పుడు ఎవరికి బౌలింగ్? ఇవ్వాలి? ఎవరిని ఎప్పుడు బ్యాటింగ్?కు పంపాలి? అనే విషయాలు పక్కా గుర్తుంటాయి' అని రోహిత్ అన్నాడు. ముంబయి రీసెంట్?హో వాంఖడే వేదికగా మ్యాచ్ ఆడింది. అయితే ఈ మ్యాచ్?కు ముందు మైదానంలో రోహిత్ ప్రాక్టీస్ చేస్తుండగా, అతడు బాదిన ఓ బంతి అక్కడే పని చేస్తున్న గ్రౌండ్ స్టాఫ్?కు తగిలింది. మోకాలికి బంతి బలంగా తాకడంతో గ్రౌండ్ స్టాఫ్? మెంబర్ అక్కడే కిందపడ్డాడు. దీంతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే ఆపేసి అతడి వద్దకు వెళ్లి పరిస్థితిని కనుక్కున్నాడు. దీనికి సంబంధించిన వీడియోను ముంబయి తన ఎక్స్? అకౌంట్?లో షేర్ చేసింది. గ్రౌండ్‌స్టాఫ్ పట్ల రోహిత్ చూపిన కేర్, గౌరవాన్ని అభిమానులు ప్రశంసిస్తున్నారు.

## పంత్‌ను చూసి నేర్చుకోండి: యువరాజ్ సింగ్

టీమిండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ సోషల్ మీడియా వేదికగా తన శిష్యులపై ఫన్నీగా విరుచుకుపడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ ముంగిట తనకు అండగా నిలిచిన యువీకి రిషబ్ పంత్ ఓ ఖరీదైన గోల్ఫ్ క్లబ్‌ను కానుకగా ఇచ్చాడు. ఈ బహుమతిని అందుకున్న యువీ.. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ వంటి ఇతర యువ ఆటగాళ్లను ట్యాగ్ చేస్తూ, "కొంచెం సిగ్గు తెచ్చుకోండి.. పంత్‌ను చూసి నేర్చుకోండి" అంటూ సరదాగా ఆటపట్టించాడు. గత కొంతకాలంగా సరైన ఫామ్‌లో లేక టీ20 వరల్డ్ కప్ జట్టులోనూ చోటు దక్కించుకోలేక ఇబ్బంది పడుతున్న రిషబ్ పంత్.. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు యువరాజ్ సింగ్‌ను కలిసి గైడెన్స్ కోరాడు. యువీ తన మెంటల్ స్ట్రెంత్, కాన్ఫిడెన్స్ పెంచడంలో కీలక పాత్ర పోషించారని రిషబ్ పంత్ భావించాడు. అందుకే కృతజ్ఞతగా, రిటైర్మెంట్ తర్వాత గోల్ఫ్ ఆడుతున్న యువీకి గోల్ఫ్ క్లబ్‌ను గిఫ్ట్‌గా పంపాడు. దీనిపై ఒక నోట్ రాస్తూ.. "ప్రియమైన యువీ పాజీ, మీ సపోర్ట్, గైడెన్స్‌కు ధన్యవాదాలు. గోల్ఫ్ కోర్స్‌లో కలుద్దాం.. లవ్ రిషబ్ పంత్" అని పేర్కొన్నాడు. యువరాజ్ సింగ్ ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. తన పర్యవేక్షణలో శిక్షణ పొందిన మిగతా కుర్రాళ్లపై సెటైర్లు వేశాడు. ముఖ్యంగా శుభ్‌మన్ గిల్‌ను నంబర్ 2 బేషరమ్ అని, అభిషేక్ శర్మను నంబర్ 1 బేషరమ్ అని సరదాగా పిలుస్తూ.. పంత్‌ను చూసి నేర్చుకోవాలని చురకలు అంటించాడు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, అబ్దుల్ సమద్, ప్రియాన్ష్ ఆర్య వంటి ప్లేయర్లను కూడా ఈ పోస్ట్‌లో ట్యాగ్ చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. యువరాజ్ సింగ్‌తో శిక్షణ పొందినప్పటికీ.. ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రిషబ్ పంత్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 9 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 204 పరుగులు మాత్రమే చేశాడు. ఆయన సగటు 25.50 కాగా.. స్ట్రైక్ రేట్ 128.30గా ఉంది. రిషబ్ పంత్ వైఫల్యంతో పాటు ఆయన జట్టు కూడా 9 మ్యాచ్‌ల్లో కేవలం 2 విజయాలతో పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. దీంతో ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించినట్లేనని విశ్లేషకులు చెబుతున్నారు.

## విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన రోహిత్ శర్మ

ఐపీఎల్ లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ అదరగొట్టింది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన పోరులో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తన క్లాస్ పవర్ ఏంటో చూపించాడు. గత కొన్ని మ్యాచులకు దూరంగా ఉన్న హిట్ మ్యాన్.. ప్లేయింగ్ ఎలెవన్ లోకి తిరిగి వచ్చిన వెంటనే విధ్వంసం సృష్టించాడు. అతని మెరుపు బ్యాటింగ్ ధాటికి లక్నో నిర్దేశించిన భారీ లక్ష్యం ముంబై ముందు చిన్నబోయింది. ఈ మ్యాచ్ రోహిత్ శర్మకు బ్యాటింగ్‌లోనే కాకుండా ఒక ప్లేయర్‌గా కూడా చాలా స్పెషల్. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక మ్యాచులు ఆడిన ఆటగాళ్ల జాబితాలో రోహిత్ ఇప్పుడు రెండో స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ (276 మ్యాచులు)ని అధిగమించి, 277వ మ్యాచ్‌తో రోహిత్ ఈ ఘనత సాధించాడు. ప్రస్తుతం ఎంఎస్ ధోనీ 278 మ్యాచులతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ ఈ సీజన్‌లో ఇంకా బరిలోకి దిగకపోవడంతో రోహిత్, కోహ్లీ ఇద్దరూ త్వరలోనే అతన్ని దాటే అవకాశం ఉంది. ముంబై ఇండియన్స్ స్పిన్నర్ రఘు శర్మ ప్రస్తుతం ఐపీఎల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాడు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అక్షత్ రఘువంశీని అవుట్ చేసిన తర్వాత అతను చూపించిన ఎమోషనల్ నోట్ అందరినీ ఆకట్టుకుంది. ఆ సెలబ్రేషన్ వెనుక ఉన్న అసలు కారణాన్ని, తన కష్టతరమైన జర్నీని రఘు శర్మ తాజాగా వివరించాడు. తన లైఫ్ మారడానికి ఎంఎస్ ధోనీనే కారణమని అతను చెప్పుకొచ్చాడు. "ఇదంతా 2011 సమయంలో మొదలైంది. మా ఇంట్లో అందరూ డాక్టర్లు, ఇంజనీర్లు ఉండటంతో నేను కూడా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాను. కానీ అప్పుడు నేను చాలా లావుగా ఉండేవాడిని. సుమారు 102 కిలోల బరువు ఉండేవాడిని. 2011 వరల్డ్ కప్ ఫైనల్ లో శ్రీలంకపై ధోనీ కొట్టిన ఆ విన్నింగ్ సిక్సర్ చూశాక నాకు క్రికెట్ పై విపరీతమైన ఆసక్తి కలిగింది. ఆ ఒక్క షాట్ నా ఆలోచనలను మార్చేసింది" అని రఘు తెలిపాడు. తను క్రికెట్ ఆడతానన్నప్పుడు తండ్రి కూడా సపోర్ట్ చేయలేదని రఘు గుర్తు చేసుకున్నాడు. "నువ్వు చాలా లావుగా ఉన్నావు, క్రికెట్ లో చాలా పరిగెత్తాల్సి ఉంటుంది, ఇది నీవల్ల కాదు అని మా నాన్న చెప్పారు. నేను క్రికెట్ నేర్చుకోవడం మొదలుపెట్టినప్పుడు నా వయస్సు 21 ఏళ్లు. అప్పటికే ఏజ్ గ్రూప్ క్రికెట్ ఆడే అవకాశాలన్నీ అయిపోయాయి. కానీ నా లక్ష్యంపై నాకు గురి ఉంది. దేవుడిపై నమ్మకం ఉంచి ప్రాక్టీస్ మొదలుపెట్టాను" అని రఘు ఎమోషనల్ అయ్యాడు.లెగ్ స్పిన్ బౌలింగ్ లో పట్టు సాధించడానికి రఘు శర్మ ఎంతో కష్టపడ్డాడు. వారంలో ఆరు రోజులు కేవలం బౌలింగ్ పైనే ఫోకస్ పెట్టేవాడు. ఇప్పటికీ అతను ప్రతిరోజూ కనీసం 10 ఓవర్ల పాటు బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తాడు. నిరంతరం బౌలింగ్ చేయడం వల్లే మణికట్టు సహజంగా పని చేయడం మొదలవుతుందని అతను నమ్ముతాడు. ఒక ప్రొఫెషనల్ ఇంజనీర్ నుంచి కష్టపడే క్రికెటర్ గా మారడం వెనుక రఘు పడ్డ శ్రమ సామాన్యమైనది కాదు. ముంబై ఇండియన్స్ టీమ్ రఘు శర్మను 2025లో రూ. 30 లక్షలకు కొనుగోలు చేసింది. ఆ ఏడాది అతను కేవలం నెట్ బౌలర్‌గా మాత్రమే సేవలు అందించాడు. విఘ్నేష్ పుత్తూర్ గాయపడటంతో రిప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా మెయిన్ టీమ్ లోకి వచ్చాడు. 2025లో ఒక్క మ్యాచ్ ఆడే ఛాన్స్ రాకపోయినా, మేనేజ్మెంట్ అతనిపై నమ్మకంతో రిటైన్ చేసుకుంది. చివరకు 2026లో చెన్నై సూపర్ కింగ్స్ పై రఘు తన ఐపీఎల్ డెబ్యూ చేశాడు. రఘు శర్మ స్టోరీ చూస్తుంటే ఏ వయసులోనైనా కష్టపడితే అనుకున్నది సాధించవచ్చు అని అర్థమవుతోంది.



# ఫైనల్ మ్యాచ్ వేదిక మార్పు..

ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్ వేదిక అధికారికంగా ఖరారైంది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుహోమ్ గ్రౌండ్ అయిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టైటిల్ పోరును బీసీసీఐ అనూహ్యంగా అహ్మదాబాద్‌కు మార్చింది. ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ మైదానంగా పేరొందిన నరేంద్ర మోదీ స్టేడియం మే 31న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. వాస్తవానికి ప్రతి ఏడాదీ గతేడాది విజేతగా నిలిచిన జట్టు సొంత మైదానంలో ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది ఆ సంప్రదాయాన్ని పక్కనపెట్టారు. స్థానిక క్రికెట్ అసోసియేషన్, అధికారుల నుంచి వచ్చిన కొన్ని డిమాండ్లు తమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని, ఆ కారణం వల్లే ఫైనల్ వేదికను అహ్మదాబాద్‌కు మార్చామని బీసీసీఐ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా వెల్లడించారు. ప్లేఆఫ్స్, ఫైనల్ మ్యాచ్‌ల పూర్తి షెడ్యూల్‌ను బోర్డు బుధవారం విడుదల చేసింది. గత ఐదేళ్లలో అహ్మదాబాద్‌లో ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరగడం ఇది నాలుగోసారి కావడం విశేషం. మే 26 నుంచి ప్లేఆఫ్స్ మ్యాచ్‌లు మొదలుకానున్నాయి. వేదిక మార్పుపై బీసీసీఐ చేసిన ప్రకటనలో నిబంధనలకు విరుద్ధమైన డిమాండ్ల గురించి ప్రస్తావించారే తప్ప, అసలు కారణం ఏమిటో నేరుగా చెప్పలేదు. అయితే పలు నివేదికల ప్రకారం చూస్తే, స్థానిక రాజకీయ నాయకుల నుంచి వచ్చిన అసాధారణ డిమాండ్ల వల్లే ఈ మార్పు జరిగినట్లు స్పష్టమవుతోంది. ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కు ముందే కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయనంద్ కాశప్పనవర్ బహిరంగంగానే వీఐపీ పాస్‌ల డిమాండ్ తెరపైకి తెచ్చారు. ప్రజాప్రతినిధులమైన తాము క్యూలో నిలబడలేమని, ప్రతి ఎమ్మెల్యేకు కనీసం ఐదు ఐపీఎల్ టికెట్లు ఇవ్వాలని ఆయన పట్టుబట్టారు. ఆ తర్వాత వెంటనే కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఎంపీలు, ఎమ్మెల్యేలకు మ్యాచ్‌కు మూడు ఉచిత టికెట్ల చొప్పున కేటాయిస్తామని వెల్లడించారు. బీసీసీఐ ఈ వ్యవహారంపై నేరుగా స్పందించనప్పటికీ, వేదికను మార్చడం వెనుక ఉన్న అసలు కారణం ఇదేనని క్రీడా వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. నల్ మ్యాచ్ కోసం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియాన్ని ఎంచుకోవడానికి బలమైన కారణాలే ఉన్నాయి. అత్యధిక సీటింగ్ సామర్థ్యం ఉన్న ఈ మైదానం ఇప్పటికే ఎన్నో ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌లకు విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చింది. ఇక్కడ అత్యుత్తమ మౌలిక సదుపాయాలు ఉండటంతో పాటు, బయటి వ్యక్తుల నుంచి అనవసరమైన ఒత్తిళ్లు తక్కువగా ఉంటాయి. భారీ అంచనాలు ఉండే ఫైనల్ లాంటి మ్యాచ్‌ను సురక్షితమైన, నియంత్రిత వాతావరణంలో నిర్వహించడానికి బీసీసీఐకి ఇది సరైన వేదికగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే, ఈ వేదిక మార్పు కేవలం సౌలభ్యం కోసమే కాకుండా, నిర్వహణపై తమకు పూర్తి పట్టు ఉండేలా బోర్డు తీసుకున్న జాగ్రత్తగా పరిగణించవచ్చు. ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ పూర్తి షెడ్యూల్ ఈ విధంగా ఉంది. లీగ్ దశలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్ల మధ్య మే 26న ధర్మశాలలోని హెచ్‌పీసీఏ స్టేడియంలో క్వాలిఫయర్-1 మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత మే 27న న్యూ చండీగఢ్‌లోని న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మూడో, నాలుగో స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్‌లో తలపడతాయి. అదే మైదానంలో మే 29న క్వాలిఫయర్-2 జరగనుంది. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టు, ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు ఈ మ్యాచ్‌లో ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. ఇక విజేతను నిర్ణయించే గ్రాండ్ ఫైనల్ మే 31న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో అట్టహాసంగా జరగనుంది. ఈ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లను మూడు వేర్వేరు నగరాల్లో నిర్వహించడం ఈ సీజన్‌లో తీసుకున్న ప్రత్యేక నిర్ణయమని, బెంగళూరు వ్యవహారం వల్లే ఈ రకమైన మార్పులు చేయాల్సి వచ్చిందని బోర్డు వివరించింది.

# పాండ్యాను దూరం పెట్టిన ముంబై ఇండియన్స్!

ఐపీఎల్ 2026 సీజన్ ముంబై ఇండియన్స్‌కు జట్టుకు పీడకలగా మారింది. వారికి అసలు కలిసి రాలేదు. ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు, ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 9వ స్థానానికి పడిపోయి అత్యంత దారుణమైన ప్రదర్శన ఇస్తోంది. ఈ కష్టకాలంలో జట్టును ముందుండి నడిపించాల్సిన కెప్టెన్ హార్దిక్ పాండ్యా చుట్టూ ఇప్పుడు వివాదాలు, సందేహాలు ముసురుకున్నాయి. తాజా సమాచారం ప్రకారం రాయ్‌పూర్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరుగనున్న కీలక పోరు కోసం ముంబై ఇండియన్స్ జట్టు విమానాశ్రయం నుంచి బయల్దేరగా అందులో హార్దిక్ పాండ్యా కనిపించలేదు. దీంతో ఆయనను ముంబై ఇండియన్స్ పక్కన పెట్టారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. మే4న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హార్దిక పాండ్యా ఆడలేదు. ఆ సమయంలో అతనికి వెన్నునొప్పి ఉన్నట్టు జట్టు యాజమాన్యం అధికారికంగా ప్రకటించింది. హార్దిక్ స్థానంలో సూర్య కుమార్ యాదవ్ ఆ మ్యాచ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. అయితే బుధవారం ముంబై విమానాశ్రయం టెర్మినల్ 1 వద్ద జట్టు సభ్యులందరూ కనిపించినప్పటికీ , హార్దిక పాండ్యా మాత్రం వారిలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అతను నేరుగా రాయ్‌పూర్‌లో జట్టుతో కలుస్తాడా లేదా అనే విషయంలో ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత లేదు. క్రికెట్ వర్గాల్లో హార్దిక్ గైర్హాజరీపై కేవలం గాయం మాత్రమే కారణం కాకపోవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో హార్దిక్ పాండ్యా బ్యాట్‌తో, బంతితో దారుణంగా విఫలమయ్యాడు. ఇప్పటి వరకు ఆడిన 8 మ్యాచ్‌లలో 146 పరుగులు మాత్రమే చేశాడు. అది కూడా స్ట్రైక్ రేట్ 136.45 ఉంది.



బౌలింగ్‌లోనూ ప్రభావం చూపలేకపోయాడు. రోహిత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించి హార్దిక్ పాండ్యాను పీఠంపై కూర్చోబెట్టం ముంబై ఇండియన్స్‌కు ఇబ్బందిగా మారింది. జట్టు సమన్వయం దెబ్బతింది. హార్ధిక్ గాయం గురించి ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ.... అతనికి వెన్నునొప్పి ఉందని నాకు మధ్యాహ్నం తెలిసింది. అది ఎంత తీవ్రంగా ఉందో, అతను ఎప్పుడు తిరిగి వస్తాడో నాకు తెలియదు అని కామెంట్ చేశాడు. మే 6 మధ్యాహ్నం జట్టు సభ్యులు విమానాశ్రయానికి చేరుకున్న సమయంలో ఈ విషయం వెలుగు చూసింది. ఒక వేళ హార్దిక అందుబాటులో లేకపోతే కెప్టెన్ ఎవరు అవుతారనే చర్చ జరుగుతుంది. చాలా మంది సూర్యకుమార్ ఉంటాడు కదా అనుకుంటారు. కానీ సూర్య కుమార్ భార్య గర్భవతి, ఆమెకు ఒకట్రెండు రోజుల్లో బిడ్డ పుట్టబోతోంది. అందుకే అతను కూడా జట్టుకు దూరంగా ఉంటాడు. చివరకు రోహిత్ శర్మకు పగ్గాలు అప్పగించే ఛాన్స్ ఉందని సమాచారం. ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన పది మ్యాచ్‌లో కేవలం మూడింటిలోనే గెలిచింది. జట్టులో జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ వంటి దిగ్గజాలు ఉన్నప్పటికీ సమష్టిగా విజయాలు సాధించడంలో విఫలమవుతోంది. రోహిత్ శర్మ నుంచి హార్ధిక్‌కు నాయకత్వ మార్పిడి ఆశించిన స్థాయిలో సాఫీగా జరగలేదు. గ్రౌండ్‌లో హార్దిక్ తీసుకుంటున్న నిర్ణయాలు, క్లిష్ట సమయంలో వికెట్లు తీయలేకపోవడం జట్టును మరింత కష్టాల్లోకి నెట్టాయి. హార్దిక్ పాండ్యా గాయం తీవ్ర ఎంత, అతను రాయ్‌పూర్ మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడా లేకా ముంబై ఇండియన్స్ యాజమాన్యం నాయకత్వం మార్పుపై ఆలోచిస్తుందా అనేది ఒకట్రెండు రోజుల్లో తేలనుంది.

# విశ్వజ



## బ్రేక్‌ఫాస్ట్‌ను బ్రేక్ చేస్తున్నారా?

ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మిస్ చేస్తున్నారా? అయితే, మీ మానసిక ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉన్నదట. 'అల్పాహారం–మానసిక ఆరోగ్యం'పై చేసిన ఓ సర్వే.. ఈ విషయాలను వెల్లడిస్తున్నది. 'హాంకాంగ్ యూత్ ఎపిడెమియోలాజికల్ స్టడీ ఆఫ్ మెంటల్ హెల్త్' పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందుకోసం 15 నుంచి 24 ఏళ్ల వయసుగల 3,154 మందిని ఎంపిక చేశారు. వీరి రోజూవారి ఆహార అలవాట్లను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం ఏదో ఒకటి తిన్నవారితో పోలిస్తే.. అల్పాహారం దాటవేసినవారు ఎక్కువ ఉద్రేకంతో, ఆందోళనతో, నిరాశతో కనిపించినట్లు పరిశోధకులు గుర్తించారు. అధ్యయనంలో పాల్గొన్న వారిలో 85% మంది ప్రతిరోజూ లేదా అడపాదడపా ఏదో ఒక అల్పాహారం తీసుకున్నారు. మిగిలిన 15% మంది బ్రేక్‌ఫాస్ట్‌ను పూర్తిగా దాటవేశారు. ఈ సందర్భంగా అల్పాహారం తీసుకోని వారిలో శ్రద్ధ తగ్గిపోవడం, స్వీయ నియంత్రణను కోల్పోవడం లాంటి సమస్యలను గుర్తించినట్లు అధ్యయనకారులు చెబుతున్నారు. ఇక అల్పాహారం దాటవేసేవారు తక్కువ ఉత్పాదకత కలిగి ఉన్నారని, పేలవమైన పనితీరును కనబర్చినట్లు గుర్తించారు. ఉద్యోగాలలోనూ తక్కువ సామర్థ్యం కలిగి ఉన్నారని నివేదించారు. బ్రేక్‌ఫాస్ట్‌ను దాటవేయడం వల్ల మధ్యాహ్నం వరకే నిస్సత్తువ ఆవహిస్తుందనీ, దాంతో దేనిమీదా శ్రద్ధ పుట్టదని చెబుతున్నారు. అందుకే, ఏ రకమైన ఆహారం, ఎంత పరిమాణంలో తింటారనే విషయాలతో సంబంధం లేకుండా.. ఉదయంపూట ఏదో ఒకటి తినడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక అల్పాహారం వల్ల మానసిక ఆరోగ్య ప్రయోజనాలతోపాటు శారీరక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత.. మధ్యాహ్నంపూట తక్కువ కేలరీలు తీసుకుంటారు. దాంతో బరువు అదుపులో ఉంటుంది. రక్తంలోనూ చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి.

## ఇల్లంటే ఓ ఎమోషన్!



కొందరికి ఇల్లు అంటే స్టేటస్ సింబల్‌గా భావిస్తారు. రిచ్‌గా కనిపించాలని అనుకుంటారు. నటి అదితి రావ్ హైదరీ మాత్రం ఇల్లంటే నాలుగు గోడల నిర్మాణం కాదనీ, ఓ ఎమోషన్ అని చెబుతున్నది. అభిరుచికి తగ్గట్టు, చిన్ననాటి జ్ఞాపకాలతో తన నివాసాన్ని ఓ అందమైన గూడుగా మార్చుకుందామె! 'నేను పనిచేసేది పొగడ్తల ప్రపంచంలో.. కానీ, నాకు నిజమైన కాంప్లిమెంట్ ఏంటో తెలుసా? ఎవరైనా నా ఇంటికి వచ్చినప్పుడు వాళ్లు చాలా కంఫర్ట్ ఫీల్ అవ్వాలి. వాళ్ల ఇల్లే అన్నట్టుగా భావించాలి! అదే నాకు ఎక్కువ సంతృప్తినిస్తుంది' అని చెప్పుకొచ్చింది అదితి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన ఇంటి గురించి చెబుతూ.. 'మీరు నమ్మరు!! చిన్నప్పుడు నాన్న నాకు ఒక అద్భుతమైన బొమ్మల ఇల్లు తయారు చేసిచ్చారు. అందులోనే బెడ్‌రూమ్‌లు, మంచాలు, చిన్న చిన్న మనుషుల బొమ్మలు, ఇంటి చుట్టూ లైట్లు, మెలికలు తిరిగిన మెట్లు ఇలా భలేగా ఉండేది. నేను ఈ ఇంటికి వచ్చినప్పుడు.. నా బొమ్మల ఇల్లే అనిపించింది' అని తన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంది. 'నాకు వెంటిలేషన్ అంటే చాలా ఇష్టం. హాల్‌లో కిటికీ పక్కన కూర్చుని, అలా ఎక్కడికో చూస్తూ ఆలోచనల్లో ఉండిపోతాను. మా ఇల్లు కాస్త చిన్నదే! కానీ, చాలా సౌకర్యంగా ఉంటుంది. ముంబయి లాంటి నగరంలో చిన్న ఓపెన్ స్పేస్ ఉండటం ప్రత్యేకమే! మనం కోరుకున్న ఇంట్లో ఉన్నప్పుడు.. అనుకున్న డెస్టినీకి చేరుకున్న ఫీలింగ్ కలుగుతుంది. మనల్ని మనమే కొత్తగా కనుక్కున్నట్టు అనిపిస్తుంది. నావరకైతే ఇల్లంటే ఓ నిర్మాణం కాదు.. భావోద్వేగం' అని ఇంటితో ఉన్న బంధాన్ని పంచుకుంది అదితి.

# షుగర్ పేషెంట్స్ ఎంత సేపు నడవాలి



**- ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!!**

మధుమేహం. ఒక్క సారి వచ్చిందంటే జీవితాంతం జాగ్రత్తగా ఉండాల్సిందే. ప్రస్తుత కాలంలో మధు మేహ వ్యాధి గ్రస్తుల సంఖ్య పెరగటానికి అనేక కారణాలు ఉన్నాయి. సక్రమమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు పాటిస్తే డయాబెటిస్ ముప్పు తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. అందు లో భాగంగా ముఖ్యంగా రోజూ వాకింగ్ చేస్తే డయాబెటిస్?తో బాధపడుతున్న వారికి ఎంతో మేలు జరుగుతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే, మధుమేహం ఉన్న వారు ఎంత సేపు నడవాలి .. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దాని పైన నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచటం లో నడక సహకరిస్తుంది. డయాబెటిస్ బాధితులు రోజుకు కనీసం 30 నిమిషాలు నడిస్తే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వారంలో 5 రోజులు, రోజుకి 30 నిమిషాలు వాకింగ్ చేస్తే మేలని పరిశోధనలు వెల్లడించాయి. అదే విధంగా క్రమం తప్ పకుండా ఏరోబిక్ వ్యాయామం చేయడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయని అధ్యయనం లో తేలింది. శరీరంలో ఒత్తిడిని పెంచే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తి పెరిగితే రక్తంలో షుగర్ లెవల్స్ పెరుగుతాయి. యోగా, ధ్యానం, వ్యాయామం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. ఎవరికైనా శారీరక శ్రమ అవసరమని, అందుకోసం క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలని చెబుతున్నారు. ఫలితంగా రక్తంలో షుగర్ స్థాయిలు అదుపులో వస్తాయని వివరిస్తున్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ .. లంచ్.. డిన్నర్ తరువాత కనీసం పది నిమిషాలు నడిస్తే రక్తంలో షుగర్ లెవల్స్ అదుపులోకి వస్తాయని వెల్లడిస్తున్నారు. వాకింగ్ చేసేటప్పుడు గంటకు మూడు నుంచి నాలుగు మైళ్ల మితమైన వేగంతో నడిస్తే ఇన్సులిన్ స్థాయిలు పెరగడంతోపాటు గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి. అయితే, వాకింగ్ వేళ పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. జాయింట్లపై ఒత్తిడి పడకుండా ఉండాలంటే సమాంతరంగా ఉన్న నేలపై నడక కొనసాగించాలని చెబుతున్నారు. ఆ తర్వాత మెట్లు ఎక్కడం, దిగడం చేయాలని తెలిపారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పుడు ఉదయం లేదా సాయం త్రం వేళల్లో వాకింగ్?కు ప్రత్యేక సమయం కేటాయించుకోవాలి. వాకింగ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరిగి చర్మానికి ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా ముఖంలో నీరసం పోయి సహజ కాంతితో ఉండేలా చేస్తుందని వెల్లడిస్తున్నారు.

# స్టీల్ డబ్బాల్లో వద్దు..

ప్లాస్టిక్ డబ్బాల వినియోగం ఆరోగ్యానికి హానికరం. అందుకే, ఆహార పదార్థాల నిల్వకోసం స్టీల్ పాత్రలనే ఎక్కువగా వాడుతున్నారు. కానీ, కొన్ని పదార్థాలు స్టీల్‌తో రసాయన చర్య జరుపుతాయని నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిని స్టీల్ పాత్రల్లో స్టోర్ చేయొద్దని సూచిస్తున్నారు. టమాటాల్లోని సహజ ఆమ్లాలు.. ఉక్కుతో చర్య జరుపుతాయి. దాంతో, ఆహార పదార్థాల రుచితోపాటు పోషకాలు కూడా దెబ్బతింటాయి. కాబట్టి, టమాటా వంటకాలను స్టీల్ డబ్బాల్లో నిల్వ చేయకపోవడమే మంచిది. సిరామిక్ బౌల్, గాజు కంటెయినర్లు వాడుకోవచ్చు. అసిడిక్ లక్షణాలు ఉండే పచ్చళ్లను కూడా స్టీల్ డబ్బాలకు దూరంగా ఉంచాలి. మామిడి, నిమ్మ, ఉసిరి, చింతపండులో ఉండే ఆమ్ల లక్షణాలు.. దీర్ఘకాలంలో స్టీల్‌తో రసాయన చర్య జరుపుతాయి. ఫలితంగా పచ్చళ్ల రుచి మారడంతోపాటు ఓ రకమైన మెటాలిక్ టేస్ట్ కూడా వస్తుంది. పచ్చళ్లు కూడా త్వరగా పాడవుతాయి. అందుకే, పచ్చళ్లకు స్టీల్ డబ్బాల కన్నా.. గాజు పాత్రలు, సిరామిక్ జాడీలే మంచివి. ఇక కట్ చేసిన పండ్లు, ఫ్రూట్ సలాడ్ వంటివి కూడా.. స్టీల్ గిన్నెల్లో పెట్టడం మంచిది కాదట. వాటిని ఎక్కువ సమయంపాటు స్టీల్ కంటెయినర్లలో ఉంచితే.. నీటిశాతం పెరుగుతుంది. రుచి కూడా దెబ్బతింటుంది. బదులుగా.. గాజు పాత్రల్లో ఉంచితే ఫ్రెష్‌గా ఉంటాయి. సిట్రస్ జాతికి, స్టీల్‌కు పడనే పడదు. అందుకే, నిమ్మపండ్లతో చేసే లెమన్ రైస్, లెమన్ జ్యూస్ కూడా స్టీల్ డబ్బాల్లో స్టోర్ చేయొద్దు. మామిడికాయలు, చింతపండుతో తయారైన పదార్థాలను స్టీల్ డబ్బాలో నిల్వ చేసినా.. వాటి రుచి తగ్గుతుంది. ఇక పెరుగులోనూ సహజసిద్ధమైన ఆమ్ల లక్షణాలు ఉంటాయి. కాబట్టి, పెరుగును స్టీల్ డబ్బాల్లో ఎక్కువ సమయంపాటు పెడితే.. దాని రుచితోపాటు టెక్చర్ కూడా మారుతుంది. పెరుగును సిరామిక్, గాజు పాత్రల్లో నిల్వ చేయడమే ఉత్తమం.



# మార్కెట్

## సౌత్ ఇండియాలో ఆషాఢం సేల్స్

### ఆర్ఎస్ బ్రదర్స్‌లో ఆఫర్లే ఆఫర్లు

హైదరాబాద్ : కొనుగోలుదారులను ఆకట్టుకోవడంలో ఎప్పుడూ ఆర్ఎస్ బ్రదర్స్ ముందుంటుంది. ఆషాఢ మాసాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన 'సూపర్ ఆషాఢం కేజీ సేల్' క్యాప్షన్‌తో ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లకు కస్టమర్ల నుంచి భారీ స్పందన లభిస్తున్నది. అన్ని రకాల వస్త్రాలపై 70 శాతం వరకు తగ్గింపు ధరతో అందిస్తున్నది. సంస్థ అందిస్తున్న పలు ఆఫర్లు రూ.3,695 ధర కలిగిన అలంకారీ ప్రింట్ చీరను కొనుగోలు చేసిన వారికి రెండో చీరను రూ.39కే అందిస్తున్నది. అన్ని రకాల లేడీస్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్‌పై ఆకర్షణీయమైన ధరకే విక్రయిస్తున్నది. 22 క్యారెట్ కలిగిన బంగారు ఆభరణాల కొనుగోలుపై ప్రతీగ్రాముకి రూ.200 తగ్గింపునిస్తున్నది. పాత బంగారం ఎక్స్ఛేంజ్‌పై గ్రామునకు రూ.100 అదనంగా పొందవచ్చును. కేజీ వెండి వస్తువులపై రూ.5 వేల తగ్గింపునిస్తున్నది.




# టీసీఎస్‌లో భయం.. భయం..

**కొత్త పాలసీతో ఎంప్లాయీస్‌లో గుబులు**

**ముగిసిన 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్**

**లేఆఫ్‌లు, డిమోషన్లపై పెరుగుతున్న ఆందోళన**

**కేంద్రం జోక్యానికి ఉద్యోగ సంఘాల లేఖ**



ఆడుతూ పాడుతూ పని, ఆకర్షణీయ వేతనాలు, విలాసవంతమైన జీవితం. ఇదీ.. ఐటీ రంగంలో కొలువుల తీరు. అయితే నిన్నమొన్నటిదాకా ఇలా ఉండచ్చేమోగానీ.. ఇప్పుడు మాత్రం సీన్ రివర్సైంది. కొరవడిన ఉద్యోగ భద్రత, జీతాల్లో కోతలు, ఒత్తిడితో కూడిన జీవనం. ఇదీ.. ఐటీ రంగ ఉద్యోగుల ప్రస్తుత పరిస్థితి. సాంకేతిక మార్పులు, పెరుగుతున్న పోటీ, పడిపోతున్న ఆదాయం ఇలా.. ఎన్నెన్నో అంశాలు ఐటీ కంపెనీలను ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే టీసీఎస్ ఓ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ఇప్పుడిది అటు ఉద్యోగుల్లో, ఇటు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది. న్యూఢిల్లీ దేశీయ ఐటీ రంగ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తెచ్చిన కొత్త పాలసీ ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. గత నెల జూన్ 12న అమల్లోకి వచ్చిన ఈ విధానంలో 35 రోజుల బెంచ్ పాలసీ డెడ్‌లైన్ తాజాగా ముగిసింది. దీంతో సంస్థ ఉద్యోగులకు గుబులు పట్టుకుంటున్నది. వేలాది ఉద్యోగులు తమ భవిష్యత్తుపై అనిశ్చితిని చూడాల్సి వస్తున్నది మరి. కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అన్ని విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు ఈ పాలసీ వర్తిస్తుండటం గమనార్హం. ఏమిటీ కొత్త పాలసీ? ఏ ప్రాజెక్టులో భాగస్వామి కాకుండా ఏడాదిలో గరిష్ఠంగా 35 రోజుల కంటే ఎక్కువ రోజులు సంస్థలో పనిచేసే ఏ ఉద్యోగీ ఉండరాదు. అలా ఉన్నైట్టైతే వారి ఉద్యోగం రిస్క్‌లో పడ్డట్టే. ఫ్రెషర్లైతే ఉద్యోగాల్ని కోల్పోయే ప్రమాదం ఉంది. అలాగే పైస్థాయి ఉద్యోగులైతే కిందిస్థాయికి దిగజారే వీలున్నది. సీనియర్ ఉద్యోగులకు పదోన్నతులు దక్కకపోవచ్చు. వేతనాలు, ఇతర అలవెన్సుల్లో కోతలుపడే అవకాశాలూ లేకపోలేదు. ఇక ఏడాది కాలవ్యవధిలో ప్రతీ ఉద్యోగి నేరుగా క్లైయింట్ లేదా ప్రాజెక్టుతో కనీసం 225 రోజులు తప్పక పనిచేయాల్సి ఉంటుంది. మిగతా సమయాన్ని ఇంటర్నల్ టాస్క్‌లు, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఏఐ–క్లౌడ్ టెక్నాలజీ వంటి కొత్త సాంకేతికతల్ని అందిపుచ్చుకోవడం, ఇతర కార్యకలాపాల కోసం వెచ్చించవచ్చు. ఉద్యోగులేమంటున్నారు? కొత్త పాలసీతో తాము విపరీతమైన ఒత్తిడిలోకి వెళ్లిపోతున్నామని టీసీఎస్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'వినియోగం ఆధారంగా ఉద్యోగుల్ని హేతుబద్ధీకరించడం ఇదే తొలిసారి. ఉద్యోగాల తొలగింపునకే ఇది దారితీయగలదు' అని సోషల్ మీడియా వేదిక రెడిట్‌లో ఓ టీసీఎస్ ఉద్యోగి పేర్కొన్నారు. అలాగే 'టీసీఎస్‌లో నేను ఇటీవలే చేరాను. జావాలో శిక్షణ పొందుతున్నాను. కానీ నెల రోజులు కూడా కాకముందే అందుకు భిన్నం గా సపోర్టింగ్ ప్రాజెక్టులో చేరాలన్న ఒత్తిళ్లు వస్తున్నాయి' అని మరో ఉద్యోగి చెప్తున్నారు.



## వేగంగా ఆర్ఎంయూ పనులు

**2026 మార్చిలో రైల్వే బోగీల యూనిట్ ప్రారంభం**

కాజీపేట : కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో నిర్మిస్తున్న రైల్వే మల్టీ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ (ఆర్ఎంయూ) పనులు వేగంగా జరుగుతున్నాయని, వచ్చే మార్చి నాటికి ప్రారంభించాలనుకుంటున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ వెల్లడించారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆయన కాజీపేటకు వచ్చారు. ఈ పర్యటనలో భాగంగా రైల్వే సర్క్యులేటింగ్ ఏరియా, అమృత్ భారత్ పథకం పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. అయోధ్యపురం శివారులో నిర్మిస్తున్న ఈ యూనిట్‌ను సందర్శించి సంబంధిత అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. షెడ్డులో నిర్మాణ పనులను పరిశీలించి, వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తవుతాయని, వెంటనే ట్రయల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 160 ఎకరాల స్థలంలో రూ.716 కోట్లతో నిర్మిస్తున్న ఈ యూనిట్‌లో తొలి ఏడాది 600 బోగీలు, ఆ తర్వాత ఏడాదిలో 2,400 బోగీలు తయారుకానున్నాయి.

ఆంధ్రప్రదేశ్

# నేర సామ్రాజ్యానికి అధినేత జగన్

## ప్లానెట్ కిల్లర్స్ ఫారెస్ట్ డెస్ట్రాయిర్‌లో వైసిపి నేరచరిత్ర

## టిడిపి ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ

అమరావతి,మే6 : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. కిల్లర్, క్రిమినల్, మాఫియా పార్టీలకు అధ్యక్షుడని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. గొడ్డలి పార్టీ నేరాలు ప్రపంచ స్థాయికి ఎక్కాయన్నారు. వైఎస్ జగన్ అనుచరుడు.. ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి అరాచకాలు అన్నీ వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి ఇన్వెస్టిగేటివ్ ఛానల్ జావా డిస్కవర్ విడుదల చేసిన ప్లానెట్ కిల్లర్స్ ఫారెస్ట్ డిస్ట్రాయర్ డాక్యుమెంటరీలో వైసీపీ నేర చరిత్ర అంతా బయట పడిందని విమర్శించారు. బుధవారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విలేకర్లతో మాట్లాడుతూ..2003లో సీఎం నారా చంద్రబాబుపై అలిపిరి క్లేమోర్ మైన్ దాడిలో ఈ కొల్లం గంగిరెడ్డి నిందితుడిగా ఉన్నాడని గుర్తు చేశారు. వైఎస్ జగన్ బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కూడా అతడు ప్రధాన నిందితుడిగా ఉన్నారని చెప్పారు. అలాంటి వ్యక్తులతో వైఎస్ జగన్ అంటకాగుతున్నారని మండిపడ్డారు. 30 క్రిమినల్ కేసులు ఉన్న జగన్ రెడ్డి, 27 కేసులు ఉన్న కొల్లం గంగిరెడ్డి బెయిల్‌పై బయట తిరుగుతున్నారని వివరించారు. జగన్ సహవాసం అంతా ప్రపంచ స్థాయి స్మగ్లర్లు, నేరస్తులతోనే అని ఆమె వ్యంగ్యంగా అన్నారు. సీఎం చంద్రబాబు ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకర్షిస్తుంటే.. వైఎస్ జగన్ స్మగ్లర్లు, నేరస్తులతో చెట్టపట్టాల్ వేసుకుని తిరుగుతున్నారని టీడీపీ ఎమ్మెల్సీ అనురాధ తెలిపారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌లో వాడే గొడ్డళ్లన్నీ ఇడుపులపాయి నుంచే వెళ్లాయని ఆరోపించారు. జగన్ రెడ్డి విజయవాడ, తాడేపల్లి వదిలి బెంగళూరులో కూర్చొని నేరాలు, ఘోరాలకు స్కెచ్‌లు వేస్తున్నట్లుగా తమకు అనుమానం కలుగుతోందన్నారు. వైసీపీలో ఏ నాయకుడి వెనుక చూసినా నేర చరిత్ర ఉంటుందని పంచుమర్తి అనురాధ ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా చాలా మంది వైసీపీ నాయకుల నేర చరిత్రలు జావా డిస్కవర్‌లోకి వస్తాయని పేర్కొన్నారు. వైసీపీని గొడ్డలి పార్టీ అంటారా? అంటూ ఆ పార్టీకి చెందిన మహిళా నేత వాపోతోందన్నారు. వివేకానందరెడ్డిని గొడ్డలితో ఏడుసార్లు నరికి దారుణంగా హత్య చేశారని తెలిపారు. అలాంటి పార్టీని గొడ్డలి పార్టీ అనక మరేమంటారు? అని ఈ సందర్భంగా వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ చురకలంటించారు.

# నెల్లూరులో మహానాడుకు భారీగా ఏర్పాట్లు

## మహానాధు సభాస్థలి వద్ద మంత్రుల భూమిపూజ

నెల్లూరు,మే6 : ఈ నెల 27వ తేదీ నుంచి 29 వరకు తెలుగుదేశం మహానాడు నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేయనున్నారు.కోవూరు నియోజకవర్గం ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు ఏర్పాట్లకు వైభవంగా భూమి పూజ జరిగింది. ఏపీతో పాటు పలు రాష్ట్రాల నుంచి ప్రముఖులు, నేతలు, శ్రేణులు తరలి రానున్నారు. భూమి పూజలో ఎంపీ వేమిరెడ్డి, మంత్రులు ఆనం రామనారాయణ, నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు రాష్ట్ర నేతలందరూ జిల్లాలోనే ఉంటారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. భవిష్యత్తుతరాలకు ఉపయోగపడేలా తీర్మానాలు ఉంటాయన్నారు. మొదటి రెండు రోజులు 20 వేల మంది డెలిగేట్స్ వస్తారని.. మూడో రోజు బహిరంగ సభ ఉంటుందని వెల్లడించారు. బహిరంగసభకు 7 లక్షలకు పైగా కార్యకర్తలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. నెల్లూరులో మొదటిసారి మహానాడు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో 2200 ఎకరాల స్థలం ఉందని.. పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు ఉండవని అన్నారు. పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం కనిపిస్తోందన్నారు. మూడు రోజుల పాటు జరిగే మహానాడులో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంటారని తెలిపారు. అందర్నీ సమన్వయం చేస్తూ, సమష్టి కృషితో మహానాడును విజయవంతం చేస్తామని మంత్రి వెల్లడించారు.'మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గత ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తామే గెలుస్తామంటూ ప్రగల్భాలు పలికారు. ఒక్క స్థానంలోనూ వైసీపీని గెలిపించలేక పోయారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఈసారైనా కనీసం ఒక స్థానాన్ని గెలిపించే దమ్ము నీకుందా?.. దమ్ముంటే గెలిపించి చూపించు' అంటూ కాకాణికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సవాల్ విసిరారు.

# బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి

## పట్టణంలో అన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా

## మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టీకరణ

మచిలీపట్నం,మే6 : బందరు చరిత్ర తిరగరాసేలా అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నంలోని అన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్లు మున్సిపాలిటీ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బుధవారం బందరులో తాగునీటి పైపులైన్లు, డీడబ్ల్యూఎమ్ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. బందరులోని ప్రతి ప్రాంతానికి రోడ్లు, తాగునీటి సౌకర్యాలు అందించేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆరోపణలు, విమర్శలు తప్ప మాజీ మంత్రి పేర్నినానికి బందరు అభివృద్ధి పట్టదని విమర్శించారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే తొక్కి పడేస్తామని కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. గతంలో రోడ్లను కూడా పట్టించుకోలేదని వైసీపీపై మంత్రి విరుచుకుపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలు లేని మచిలీపట్నాన్ని సాకారం చేశామన్నారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి రూ.28 లక్షల వ్యయంతో పనులు ప్రారంభించామని తెలిపారు. గతంలో ఎంపీగా పని చేసిన కొనకళ్ల నారాయణ రావు, ప్రస్తుత ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో కేంద్రం నుంచి నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రాంతంలో ఇనుము దొంగిలించేశారంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు చూపించమంటే తేలుకుట్టిన దొంగల్లా పారిపోతున్నారని మండిపడ్డారు. మార్కెట్ యార్డులో పెట్టిన ఇనుము పాడైపోతుంటే.. దాన్ని వేరే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం కోసం వినియోగించడం లో తప్పేముందని ప్రశ్నించారు. తప్పు జరిగితే ఫిర్యాదు చేయాలని.. కానీ అధికారులను బెదిరించడం దుర్మార్గమని మండిపడ్డారు. 2014-19 మధ్య పేదల కోసం నిర్మించిన టిడ్కో ఇళ్లను గత ఐదేళ్లు లబ్ధిదారులకు అందకుండా పాడుబెట్టారని మంత్రి ఆరోపించారు. కరగ్రహారం లే అవుట్ పేరుతో వైసీపీ నాయకులు పేదల భూములను తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అధిక ధరకు అమ్మి లాభాలు పొందారని వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టుకోవడానికి కూడా పనికిరాని ప్రాంతాల్లో భూ కేటాయింపుల పేరుతో దోచుకున్నారనిర్ అయ్యారు.

# సర్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

## మన ఓట్లను తొలగించేలా చంద్రబాబు దళం కుట్ర

## ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో సిద్ధం కావాలి

## పార్టీ శ్రేణులకు సజ్జల హెచ్చరికలు



అమరావతి,మే6 : ఎస్ఐఆర్ ఓటర్ల జాబితా సవరణపై మరింత అప్రమత్తంగా ఉండాలని.. 175 అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు దీనిపై మరింత అవగాహన పెంచుకోవాలని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అందుకు అవసరమైన టెక్నికల్ నాలెడ్జ్‌ను పెంచుకోవాలని సూచించారు. 'ఎస్ఐఆర్ పేరుతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఒక్కో రాష్ట్రంలో 90 లక్షలకు పైగాలో తొలగించడం జరిగింది. మనం వైఎస్సార్సీపీ ఓటర్లు, సానుభూతిపరుల ఓట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. ఒకసారి ఓటు తొలగిస్తే తిరిగి చేర్చడం ఇబ్బందికరం అని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ కీలక నేతలతో సజ్జల రామకృష్ణారెడ్డి బుధవారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యకులు, ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు (కో-ఆర్డినేషన్), రాష్ట్ర కార్యదర్శులు (కో-ఆర్డినేషన్) మెంబర్లతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ ఓటర్లపై చంద్రబాబు, ఆయన టీమ్ ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. బీఎల్ఓలపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. కావున మన తరుపున ఉండే బీఎల్ఏలు కూడా సమర్థుడై, బీఎల్వోతో సమన్వయం చేసుకోవాలి. మనం ఎస్ఐఆర్‌ను అవకాశంగా తీసుకుని మన ఓటర్లను కాపాడుకోవాలి. బీఎల్ఓలు ఇప్పటికే మ్యాపింగ్ చేశారు.. కావున మనం ఏర్పాటుచేసుకున్న బీఎల్ఏలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి. ఎస్ఐఆర్ మొదలయ్యేలోగా మనం అందుకు అవసరమైన విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. బీఎల్ఏలు సాంకేతికపరంగా ఎక్స్‌పర్ట్ అయి ఉండి అందరితో సమన్వయం చేసుకోవాలి. పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ సిద్దంగా ఉంటుంది. బీఎల్ఏలకు అవసరమైన ఓరియెంటేషన్ కూడా ఇద్దాం. మనం నిరంతరం దీనిపై దృష్టిపెడితే సార్వత్రిక ఎన్నికలను సులువుగా గెలవచ్చు. అంతేకాక స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా మనం విజయం సాధించవచ్చు. ఎస్ఐఆర్ పై చర్చ అనంతరం రాష్ట్రంలో రైతులకు సంబంధించి ఈ వారంలో వచ్చేవారం ఆసుపత్రుల సందర్శన, ఆరోగ్యశ్రీ నిర్వీర్యం వంటి కార్యక్రమాలను మనం షెడ్యూల్ చేసుకున్నాం. అందరితో సమన్వయం చేసుకుని ముందుకెళ్ళాలి. కమిటీల వెరిఫికేషన్ ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా నడుస్తోంది, మీరు మరింత వేగవంతం చేయాలి. అందుకు అవసరమైన సపోర్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలి. మనకు సంబంధించి ప్రతి కార్యక్రమం కూడా మీడియాలో, సోషల్ మీడియాలో హైలెట్ చేసుకోవాలి. మన ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మంచి, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజల్లో ఎండగట్టాలి. చంద్రబాబు ప్రభుత్వ దోపిడీ, ఉన్మాదం, అవినీతి, రెడ్ బుక్ పాలనపై కూడా నియోజకవర్గాల్లో మీరు కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలి. ఈ విషయంలో జిల్లా అధ్యక్షులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన కన్నబాబు, లేళ్ళ అప్పిరెడ్డి, వరికూటి అశోక్ బాబు, అబ్బయ్య చౌదరి, కొరుముట్ల శ్రీనివాసులు, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లాది విష్ణు ఎస్ఐఆర్‌పై తమకు ఉన్న అవగాహన, అనుమానాలపై చర్చించి పార్టీ క్యాడర్ అంతా అప్రమత్తంగా ఉండాలని, ఎస్ఐఆర్ పూర్తయ్యేవరకు ఏ మాత్రం అజాగ్రత్త లేకుండా ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

# తిరుమలలో పరిపాలనా భవన నిర్మాణం

## టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా శోభరాజ్

## టిటిడి పాలకమండలి కీలక నిర్ణయాలు



తిరుమల,మే6 : తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు అంశాలపై ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు తిరుమలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపనున్నాయి. తిరుమలలోని వరహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధి పనుల కోసం రూ.3.6 కోట్ల నిధులు కేటాయించారు. అలాగే తిరుమలలో పరిపాలన భవనం నిర్మాణానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం రూ.4.5 కోట్లతో షెడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాంస్కృతిక రంగంలో భాగంగా ప్రముఖ కళాకారిణి శోభరాజ్‌ను టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమించారు. ఇక సత్యసాయి జిల్లా లేపాక్షిలో కళ్యాణ మండపం నిర్మాణానికి కూడా ఆమోదం లభించింది. టీటీడీ ఉద్యోగుల సంక్షేమం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు దర్శనం, లడ్డు కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. అలాగే ఉద్యోగుల హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. ఉద్యోగుల ఇంటి స్థలాల అభివృద్ధి పనులపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం ఇచ్చే నిధులను రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచుతూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేందుకు తిరుమలలో 51 ప్రాంతాలకు ఆధ్యాత్మిక పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇక వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జూలై 15 వరకు సిఫార్సు లేఖలను స్వీకరించకూడదని టీటీడీ నిర్ణయించింది. అదనంగా ఖమ్మంలో 20 ఎకరాల్లో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో ఆలయ నిర్మాణానికి ఇచ్చిన 20 ఎకరాల భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున చర్యలు

## మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్లు

## మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్

అమరావతి, మే6 : రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం రాజధాని అమరావతిలోని ఏపీ అసెంబ్లీలో మైనార్టీస్ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహ్మద్ నసీర్ మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. పీఎంజేవీవై కింద రూ.275 కోట్ల నిధుల విడుదల చేసినట్లు చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్ల డీపీఆర్‌లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. గుంటూరు, నంద్యాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇమామ్, మౌజన్ల బకాయి గౌరవ వేతనాల విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన వారికి కొత్తగా గౌరవ వేతనాల ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రార్థనాలయాలకు పొజిషన్ సర్టిఫికెట్స్‌పైనా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లిం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. మైనారిటీలలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రూ.20 కోట్ల నిధులు కేటాయించామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని చైర్మన్ మహ్మద్ నసీర్ తెలిపారు. మైనారిటీ హాస్టళ్లలో ఖాళీల భర్తీపై చర్యలు తీసుకుంటామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. వ్యవసాయం, విద్య, ఉపాధి రుణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. బీసీ-ఈ దూదేకుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మెగా డీఎస్సీలో ఉర్దూ టీచర్ల నియామకంపైనా చర్చించామని చెప్పారు. అన్ని రంగాల్లో మైనారిటీలకు సమాన భాగస్వామ్యం కల్పించడమే తమ కమిటీ లక్ష్యమని ఆయన వివరించారు. మైనారిటీల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని మైనారిటీ సంక్షేమ కమిటీ చైర్మన్ నసీర్ వివరించారు.

# సిఇసి నియామకంలో సిజె తొలగింపు కేసు

## విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం

న్యూఢిల్లీ,మే6 : కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరపు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్థనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ..ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించక పోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సీఈసీ, ఈసీ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ కేంద్రం చట్టం చేసింది. అయితే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన లేవనెత్తారు. ఈ చట్టం కింద జరిగిన నియామకాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

# అర్ధరాత్రి వర్షానికి కల్లాల్లో తడిసిన ధాన్యం

జయశంకర్ భూపాలపల్లి,మే6 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి వడ్లు, మొక్కజొన్నలు నీటిపాలయ్యాయి. ప్రభుత్వం వడ్లు , మక్కలు కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో రైతులు కల్లాల్లో రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసుకున్నారు. ఈ క్రమంలో అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయింది.

# అమరావతి పేరుతో బాబు దుబారా

## కలెక్టరేట్ ముందు చింతా ధర్నా

కాకినాడ,మే6 : కాకినాడ కలెక్టరేట్ వద్ద మాజీ ఎంపీ చింతా మోహన్ ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అమరావతిని ఎంత మంది ప్రజలు కోరుకుంటున్నారని చంద్రబాబును అడుగుతున్నా? అంటూ నిలదీశారు. కాసేపు అమరావతి దేవతల రాజధాని అంటాడు. మరికాసేపు మనుషుల రాజధాని అంటాడు. రేపు ఏ రాజధాని అంటాడో తెలియదు' అంటూ చింతా మోహన్ మండిపడ్డారు. రాజధాని ప్రాంతంలో కర్ర తుమ్మలు కొట్టడానికే రూ.40-50 కోట్లు ఖర్చు చేశారు. సచివాలయం భవనాలకు అద్దాలను బిగించేందుకు రూ.2 వేల కోట్లు ఖర్చు చేయడం అవసరమా చంద్రబాబు?. రాష్ట్రం అప్పుల్లో ఉంది.. చంద్రబాబు చాలా తప్పులు చేస్తున్నాడు. సచివాలయానికి రాయలసీమ, ఉత్తరాంధ్ర, ఒంగోలు నుండి కూడా ఒక్కరు రావడం లేదు. రాజధానిని చంద్రబాబు తన సొంత ఆలోచనతో చేసుకుంటున్నాడు' అంటూ చింతా మోహన్ ధ్వజమెత్తారు.

# ధర్మవరంలో ఎటిఎంను ఎత్తుకెళ్లిన దొంగలు

ధర్మవరం,మే6 : శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో దొంగలు రెచ్చిపోయారు. పార్థసారథి నగర్‌లో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ బ్యాంకు ఏటీఎంను ఎత్తుకెళ్లారు. తెల్లవారుజామున బొలెరో వాహనంలో వచ్చిన ముగ్గురు దొంగలు మాస్కులు ధరించి ఏటీఎంలోకి చొరబడ్డారు. రాడ్లతో దానిని పెకిలించడానికి ప్రయత్నించారు. ఎంతకీ రాకపోవడంతో తాళ్లు కట్టి బొలెరో వాహనంతో గట్టిగా లాగారు. ఎటీఎంను వాహనంలోకి ఎక్కించి పరారయ్యారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దొంగలు వాహనంలో బత్తలపల్లి వైపు వెళ్లినట్లు గుర్తించారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆ మార్గంలో తనిఖీలు చేపట్టారు.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా టిడిపి పాలన

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు,మే6 : ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన మోసాన్ని వైసీపీ నేతలే స్వయంగా ఒప్పుకున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. బుధవారం ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోందని మంత్రి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబు, లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

## పాపికొండలు యాత్రకు తాత్కాలిక బ్రేక్

రాజమండ్రి,మే6 : రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులకు అధికారులు సూచన చేశారు. గోదావరి నదిలో అత్యంత ఆదరణ పొందిన 'పాపికొండలు విహారయాత్ర' ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు జలవనరుల శాఖ ప్రకటించింది. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలు కురుస్తుండటంతో పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండలు యాత్రను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు మెరుగుపడి, పర్యావరణం అనుకూలించిన తర్వాతనే విహారయాత్రను పునరుద్ధరిస్తామని యంత్రాంగం వెల్లడించింది.



## ఎల్లమ్మ మూవీలో హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్

బలగం' వంటి హృదయాన్ని తాకే ఫ్యామిలీ ఎమోషనల్ చిత్రంతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన దర్శకుడు వేణు యెల్దండి తన రెండో సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతు న్నారు. 'ఎల్లమ్మ' అనే ప్రత్యేకమైన టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా హీరోయిన్ ఎంపికపై సాగుతున్న ఉత్కంఠకు ఇప్పుడు తెరపడుతున్నట్లు సమాచారం.తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమాలో నటనకు అత్యంత ప్రాధాన్యం ఉన్న పాత్ర కోసం దర్శకుడు చాలా జాగ్రత్తగా హీరోయిన్‌ను ఎంపిక చేయాలని భావించారు. ప్రారంభంలో ఈ పాత్ర కోసం సాయి పల్లవిను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. అయితే డేట్స్ సమస్యల కారణంగా ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత కీర్తి సురేష్ పేరు బలంగా వినిపించింది. ఒక దశలో ఆమె ఎంపిక దాదాపు ఖాయమని కూడా ప్రచారం జరిగింది. వీరితో పాటు శృతి హాసన్, భాగ్యశ్రీ బోర్సే, కన్నడ నటి రుక్మిణి వసంత్ పేర్లు కూడా పరిశీలనలోకి వచ్చాయి. అయితే తాజా సమాచారం ప్రకారం 'సీతా రామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ ఈ పాత్రకు దాదాపు ఫైనల్ అయినట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. భావోద్వేగ సన్నివేశాల్లో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే మృణాల్ ఈ సినిమాకు పెద్ద ప్లస్ అవుతుందని చిత్రబృందం భావిస్తోంది. ఇక ఈ చిత్రంలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, ఫేమస్ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. 'పార్శి' అనే శక్తివంతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన గ్లింప్స్‌లో ఆయన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా ఆయనే అందిస్తున్నారు.



## నితిన్ కొత్త సినిమా పూజా కార్యక్రమంతో ప్రారంభం

యంగ్ హీరో నితిన్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రూపొందుతున్న తాజా చిత్రం నేడు అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైన ఈ చిత్ర ప్రారంభోత్సవానికి చిత్ర యూనిట్ సభ్యులు హాజరై సందడి చేశారు. ఈ సినిమా ద్వారా సోము నర్రి దర్శకుడిగా వెండితెరకు పరిచయమవుతుండగా, 'అశోకవనంలో అర్జున కళ్యాణం' ఫేమ్ రితికా నాయక్ నితిన్ సరసన కథానాయికగా నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ నెలాఖరు వరకు ఇతర పనులు పూర్తి చేసుకుని, మే రెండో వారం నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను జరుపుకోనుంది. వరుస విజయాలతో జోరు మీదున్న సితార సంస్థ ఈ సినిమాతో నితిన్‌కు ఒక భారీ కమర్షియల్ సక్సెస్‌ను అందించేందుకు సిద్ధమైంది. త్వరలోనే ఈ చిత్ర టైటిల్ మరియు పూర్తి నటీనటుల వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు.






## లెనిన్ మూవీలో భాగ్యశ్రీ లుక్ విడుదల

'లెనిన్'లో అఖిల్‌తో కలిసి సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. అఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు మురళీకిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్నారు. భాగ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా టీమ్ ఓ స్పెషల్ పోస్టర్‌తో ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. ఈ సినిమాలో ఆమె భారతి అనే పాత్రలో అలరించనున్నారు. తాజాగా పంచుకున్న పోస్టర్‌లో ఆమె పౌరాణిక లుక్‌లో రాచరికపు దుస్తులు, భారీ ఆభరణాలు ధరించి కనిపించారు. తీక్షణమైన చూపులతో ఉన్న ఈ పోస్టర్ చూస్తుంటే ఆమె పాత్ర చాలా శక్తిమంతంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఈ సినిమా వాయిదా పడనుందంటూ వార్తలు రాగా నాగార్జున తన పోస్ట్‌తో వాటిని ఖండించారు. అనుకున్న తేదీ ప్రకారం జూన్ 26న ఈ సినిమా విడుదల కానున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో కొత్త అఖిల్‌ను చూస్తారని హామీ ఇచ్చారు. తాను ఫస్ట్ కట్ చూశానని అది చూశాకే నమ్మకంతో చెబుతున్నానన్నారు. చిత్తూరు నేపథ్యంలో సాగే కథ ఇది. బలమైన భావోద్వేగాలు, ఆసక్తిని రేకెత్తించే కథనంతో ప్రేక్షకులకు మంచి అనుభూతిని పంచేలా 'లెనిన్' చిత్రం రూపుదిద్దుకొంటోంది.




## సలార్ -2 షూటింగ్ త్వరలోనే...

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్–1: సీజ్ ఫైర్'. గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దీంతో దీని రెండోభాగం కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దీనిపై అప్‌డేట్ ఇచ్చారు. 'నేను ప్రభాస్ మంచి స్నేహితులం. ఎప్పుడూ ఒకరితో ఒకరం మాట్లాడుకుంటూ టచ్‌లో ఉంటాం. సలార్ రెండో భాగం షూటింగ్ అతి త్వరలోనే ప్రారభం కానుంది' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాది దీని విడుదలకు ఎ–లాన్ చేసినట్లు తెలిపారు. దీంతో వచ్చే నెలలో సలార్ సెట్స్ పైకి వెళ్లడం ఖాయమంటున్నారు అభిమానులు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో రూపొందించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెబుతారో అని ప్రేక్షకులు ఈ సీక్వెల్ కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తు న్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తు న్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తోన్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది.

## 600 కోట్ల భారీ బడ్జెట్‌తో రజనీ , కమల్ మూవీ

దక్షిణాదిలో మాత్రమే కాకుండా మొత్తం భారతీయ సినీ పరిశ్రమలో ఇప్పుడు చర్చనీయాంశంగా మారిన భారీ ప్రాజెక్ట్ ఏదైనా ఉందంటే అది సూపర్ స్టార్ రజనీకాంత్, విశ్వనటుడు కమల్ హాసన్ కలిసి నటించబోతున్న మల్టీస్టారర్ సినిమా. ఈ చిత్రాన్ని ప్రతిభావంతుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాపై భారీ స్థాయిలో అంచనాలు నెలకొనగా, తాజాగా వినిపిస్తున్న వార్తలు మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. సినీ వర్గాల్లో ప్రచారం ప్రకారం ఈ సినిమాకు సుమారు రూ.600 కోట్ల భారీ బ్జడెట్ కేటాయించినట్టు సమాచారం. ఇది నిజమైతే భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రాలలో ఒకటిగా నిలిచే అవకాశముంది. ఈ భారీ వ్యయంలో ఎక్కువ భాగం ప్రధాన నటులు మరియు సాంకేతిక బృందం పారితోషికాలకే వెళ్తున్నట్టు తెలుస్తోంది.ముఖ్యంగా రజనీకాంత్, కమల్ హాసన్ లాంటి దిగ్గజ నటులు ఒకే సినిమాలో నటించడం వల్ల వారి పారితోషికాలు కూడా అత్యంత భారీగా ఉన్నాయని సమాచారం. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా తన విజయాల నేపథ్యంలో మంచి మొత్తాన్ని అందుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నది ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ రవిచందర్ కాగా, ఆయన సంగీతం ఈ సినిమాకు మరో ప్రధాన బలం కానుంది. ఈ భారీ ప్రాజెక్ట్‌ను కమల్ హాసన్‌కు చెందిన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ నిర్మిస్తోంది. అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రం రూపొందనుందని సమాచారం. ప్రస్తుతం ముందస్తు పనులు వేగంగా కొనసాగుతుండగా, త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ పూర్తి స్థాయిలో ప్రారంభం కానుంది. ఇంత భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ మల్టీస్టారర్‌ను దర్శకుడు నెల్సన్ ఎలా రూపొందిస్తాడో అన్నది ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మొత్తానికి రజినీకాంత్ , కమల్ హాసన్ కలయిక, నెల్సన్ దర్శకత్వం, అనిరుధ్ సంగీతం కలిసివచ్చి ఈ సినిమాను భారతీయ సినీ రంగంలో ఒక కొత్త మైలురాయిగా నిలబెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor,
MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published
at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell :
7989575563, Mail:thecrimenews123@gmail.com